Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

రామానుజరావు, సోమరాజు

స్వరాజ్యరథము

గుంటూరు, 1921

Record no. 179

Rāmānujarāvu, Sōmarāju

Svarājyaradhamu

Guṇṭūru, 1921

Record no. 179

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

రామానుజరావు, సోమరాజు.

స్వరాజ్యరధము / సోమరాజు రామానుజరావు కృతము.- గుంటూరు : చంద్రికా ముద్రాక్షరశాల, 1921.

(3), 32 p. ;21 cm.

Record no. 179

Rāmānujarāvu, Sōmarāju.

Svarājyaradhamu / Sōmarāju Rāmānujarāvu kṛtamu.- Guṇṭūru : Candrikā Mudrākṣaraśāla, 1921.

(3), 32p. ;21 cm.

Record no. 179

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:

సారస్వత నికేతనము

వేటపాలెం

పుస్తకము పేరు స్వారాజ్యరథము

గ్రంథకర్త సోమరాజు రామానుజరాయ

పుస్తకము సంఖ్య 156 ..... వర్గ సంఖ్య

అభినవనాటక మాలిక సం ౩౯.

156

స్వారాజ్యరథము

(సోమరాజు రామానుజరావు కృతము.)

"ఇదె గాంధీయోగమేఘుడెంచె నిక నేతెబ్భారతీయ స్వారాజ్యరథంబొ తని సారథిత్వమున వేసాగింపుడెంచుమా జగద్గురుడే గదా దివి లోకమాన్యుడవి యుద్ఘోషించె దూరశ్రవ్యమ్ముల్ ఊరుతద్దివ్యరథంబులాగుటకు రండో భారతీయప్రజల్ !"

[స్వారాజ్యరహస్య]

అభినవనాటకమాలిక

భద్రాచలము

వారిచే ప్రకటితము.

గుంటూరు చంద్రికా ముద్రాక్షరశాలలో

ముద్రితము.

౧౯౨౧.

1921

Saraswata Niketanam, Vetapalem. Acc. No.

కాపీరైటు. వెల ౦-౮-౦.

విన్నపము

"స్వరాజ్యరథ" మను నీనాటకమునందలి ప్రథమాంకము "తిలకరాయబారము." అను పేరకిందటి చైత్రమాసమున, దుమ్ముగూడెమునందలి "ఎస్. వేంకటేశ్వర అండు కంపెనీ" వారిచేఁ బ్రకటింపఁబడి ప్రతులన్నియు విక్రయింపఁబడినవి. హేత్వంతరములచే నీగ్రంథము వేంకటేశ్వరగ్రంథమండలిచేఁ బ్రకటింపఁబడక "అభినవ నాటకమాలిక"లోఁ బ్రచురమయినది. ఈగ్రంథమాలలోని ప్రథమగ్రంథము "ప్రచండబొబ్బిలి" యిదివఱలోఁ బ్రచురితమయినది. ఈగ్రంథమాలికలోననే మద్విరచితములగు "సీతావనవాసనాటకము"ను "ద్రౌపది"యు, "బిల్వమంగళము"ను ముందు ప్రకటింపఁబడును.

ఈనాటకమును నేను వ్రాసిన స్వరూపమునకును, ముద్రింపఁబడిన స్వరూపమునకును పోలిక యెక్కుడనులేదు. నావ్రాతప్రతిని ముద్రించుటకు, ముద్రాలయము వారు సర్కారుశాసననిర్బంధమున వెనుదీయుటచేత దీని నీ స్వరూపముతోఁ బయటకుఁ దీసికొనివచ్చితిని. నాటకమును ప్రదర్శించువారు కోరినచో వ్రాతప్రతిని పంపెదము. గ్రంథగుణాగుణ విమర్శనమును పాఠకులకు వదలితిని. దోషములున్నచో సదయులు నాకెఱింగించినట్లయిన ద్వితీయముద్రణమున సవరించుకొందును. ఈగ్రంథముద్రణమునకై నాకు ధనసహాయము జేసిన మహనీయుల నామములను తెలుపవలయునని నాకెంతో యభిలాషగలదు; కాని యట్లు తెలుపుటకు నాకు వారియనుజ్ఞలేమిని మిన్నకుండవలసినవాఁడనయితిని. అందు నాకు ధనసహాయముం జేసిన, గుంటూరు తిలక నాటకసమాజమువారికి మాత్రము నాకృతజ్ఞతం దెలుపఁ గలిగినందుల కానందించుచున్నాను.

ఇట్లు బుధవిధేయుఁడు,

సోమరాజు రామానుజరావు.

భద్రాచలము.

ఇందు వచ్చు పాత్రములు.

పురుషులు.

1	దేవేంద్రుడు	...	...	అం. 1
2	గోపాలకృష్ణగోఖలే	...	...	అం. 1
3	బాలగంగాధర తిలకు	...	...	అం. 1
4	మహాత్మాగాంధి	...	...	అం. 2, 3, 5
5	మౌలానా షౌకతాలీ	...	...	అం. 2, 3, 5
6	మౌలానా మహమ్మదాలీ	...	...	అం. 5
7	అరవిందఘోషు	...	...	అం. 5
8	శ్రీనివాసశాస్త్రి	...	...	అం. 5
9	అమృతసరపౌరుఁడు	...	...	అం. 3
10	కలిపురుషుడు	...	...	అం. 4

స్త్రీలు.

11	భరతమాత	...	...	అం. 1,3, 4, 5
12	విక్టోరియా రాణి	...	...	అం. 1
13	పాంచాలి	...	...	అం. 3 5
14	అనిబిసెంటు	...	...	అం. 5
15	రత్నదేవి	...	...	అం. 3

ప్రదర్శకులకు సూచన.

ఈనాటకమును ౮ గురు మనుష్యులతోఁ బ్రదర్శింపవచ్చును. కొలదిమందిగల నాటకసమాజములవారీక్రిందివిధముగా పాత్రలను ధరింపవచ్చును. పాత్రములకుఁ గల పద్యసంఖ్యయు నిందుఁ జూపఁబడినది.

౧ గాంధి (పద్యములు. ౧౪)
౨ షౌకతాలి (,, ౧౭)
౩ భరతమాత (,, ౧౫)
౪ పాంచాలి (,, ౧)
౫ దేవేంద్రుఁడు (,, ౮)
శ్రీనివాస శాస్త్రి ,, లేవు)
కలి (,, ౬)
౬ గోఖేలు (,, ౧)
మహమ్మదాలి (,, లేవు)
౭ తిలకు (,, ౮)
పౌరుఁడు (,, ౫)
అరవిందఘోషు (,, ౧)
౮ విక్టోరియా (,, ౨)
గర్ణదేవి (,, ౧)
ఆనిబిసెంటు (,, లేవు)

ముద్రితప్రతి ప్రకారము నాటకమునందలి పద్యముల సంఖ్య ౮౯ వ్రాతప్రతి ప్రకారము ౮౮.

శ్రీరామసహాయం.

స్వరాజ్యరథము

ప్రథమాంకము.

(తిలకు రాయబారము)

ప్రదేశము-దేవేంద్రసభ.

ప్రవేశము-సుఖాసీనుఁడగు దేవేంద్రుఁడును, ఒకప్రక్క విక్టోరియారాణియు, వేరొకప్రక్క దుఃఖించు భారతమాత నోదార్చు గోఖేలు, తిలకులు.

దేవేం—అమ్మా! భరతమాతా!

ఉ॥ అమరులు ధన్యులైరి హృదయం బతిమోదరసప్రపూర్ణమై
యమరెను; గోఖలే తిలకు లార్యులు నీసుతు లిప్పుడే స్వరా
జ్యముఁ గనుఁగొని దలంచి, యనుజన్ముల పక్షముఁబూని, నిక్క స్వరా
జ్యమునకుఁ దెచ్చుటకై జననివౌ నినుఁగాంచెదు భాగ్యమల్పమే! ॥

భర— [విచారముతో] దేవేశ్వరా! దిక్కులేక దీనగతినఁబడియున్న నన్నిప్పుడోదార్చి సంస్తుతింపవలయునని దేను నీకతెరు రాలేదు. భయంకర కష్టములలోనై ప్రాణావశిష్టనై యున్న నన్ను రక్షించు తెరవాలోచింపుము.

దేవేం—అమ్మా! దుఃఖింపకుము. నీవెప్పుడును దిక్కులేనిదానవు కాలేదు.

సీ॥ దివినిఁ జేరినదాది, చెవినిల్లుగట్టి నీ, గోలయే తెల్పు గోఖేలుఁడుండ
అష్టకష్టములొర్చి యసహాయశూరుఁడై పట్టి యీ తిలకు మహాత్ముఁడుండ
ఆత్మసామ్రాజ్యమో యను మంత్రము జపించు, నసమాన గాంధీ మహాత్ముఁడుండ
సకలలోకంబుల సంహరింపఁగఁజాలు ధైర్యోన్నతుఁడు షౌకతాలియుండ
మఱియుఁ జిచ్చర విద్యులై మహినివెలయు సంగరంగాంధర్వివిధ ఐశ్వర్యధికబలుఁడు
భూరిమేధానిధులు నీదు పుత్రులుండఁ గొఱత నీకేమిఁ గలదమ్మ భరతమాత! ॥

విక్టో—వీరజననియై జగద్విక్రాంతకీర్తిని వహించిన భరతమాతగాదా యీమె? తల్లీ! నీలోత్పలసన్నిభములగు నీకన్నుల నీరేలఁ బ్రవహించెడును? పరిపూర్ణచంద్ర చంద్రికా విరాజమానమగు నీముఖకమల మేల కసివాఁడి యున్నది? కాలకృష్ణ భుజంగినిం బోలిన, నీచికురజాల మేమిటికి బద్ధముగాక చికాకుగానున్నది? నీకు నీసుతులుగాని, పతిగాని యేదోషంబులయినఁ గావింపరుగదా;

గీ॥ నెలఁతరో! బాష్పకణము నీనేత్రయుగళి,
నిఖిలజనులకు నేఁడు కాన్పించె నమ్మ!
ధన్యులను గర్భమునఁ గన్నతల్లినీవు,
శోకమందఁగ నీకేల లోకజనని?॥

భార—నాయనా! తిలకా! తండ్రీ! గోపాలకృష్ణా! ఈ యవసరమున, నాశోకమునంతను వినవలసిన విక్టోరియా మహారాణికి మీనోట నాదుఃఖమును వచింపుఁడు.

తిల—విక్టోరియా మహారాజ్ఞీ! అవధరింపుము.

సీ॥ జననంబునందిరీ జననిగర్భమునందు వ్యాసవాల్మీకాదు లాదిమునులు
సంభవమందిరీ యంబగర్భమునందు నలహరిశ్చంద్ర భూనాథవరులు
ఉద్భవమందిరీ యువిదగర్భమునందు, శ్రీరామకృష్ణావతారమూర్తు
లుదయంబునందిరీ సుదతిగర్భమునందు, కాళిదాసాది సత్కవివరేణ్యు
లంతకాలము పారతంత్ర్యమ్ము లేక స్వేచ్ఛగా నీమె మోదంబుఁ జెందెనమ్మ
మాజనని నీదు పుత్రుల మహిమచేత నేఁడు బానిసయగుట కన్నీరువిడచె॥

ఉ॥ దానమునందు సద్గుణనిధానమునందును శౌర్యమందు, స
న్మానమున న్విజేతలమనం దగియుంటిమి పూర్వ; మిప్పుడీ
బానిసవృత్తిపాల్పడియె ప్రాణము మాకుఁ జేఁదియయ్యె, నో
మానిని! పూర్వవైభవము మాసి తపించుచునుంటి మమ్మరో॥

ఆ॥ రత్నగర్భనమ్మ రమణి భారతమాత
కలుషమతులుగాంచి కన్నుగుట్టి
ధనపురాసులెల్లఁ దరలించుమా నోట
క్రూరులగుచు మన్నుఁ గొట్టినారు॥

గోఖే—తల్లీ! నీచల్లని పరిపాలనమునఁ బ్రసన్నవదనయయి యుండిన మాజననియగు భరతమాత, నేఁడు నిన్నర్థింపవచ్చినది.

భర—విక్టోరియా మహారాణీ! చిరకాలమునుండి దుఃఖభారముచేఁ దల్లడిల్లు నామదికి నీదర్శనమే నూతన చైతన్యము నొసంగినది. త్రిలోకజేతలగు, నా కుమారులు గోఖేలు తిలకు లిచ్చటనే యున్నారు. త్రిలోకాధిపతియగు దేవనాథుఁ డిచ్చ

టనే యున్నాఁడు. పూజ్యురాలవగు నీవు నాకు స్వాతంత్ర్యము నొసంగెదనని పలుమారులు పలికితివి. నీ కుమారులతో నీమరణకాలమున "హిందూదేశము జాగ్రత; హిందువులను దయఁజూడవలయు"నని పలికి యున్నావు. కాని నీతనయులు సర్వసదాశయములను విస్మరించి యున్నారు. ఇప్పుడు నీవే ధర్మప్రతిపాలనము చేయవలయును.

విక్టో—అమ్మా! నీవింతగా వచింపఁదగదు. నేను నీవిశ్వాసమును భక్తిని నెఱుంగుదును. నేనింక కొలదిదినంబులు జీవించియుండునేని నీకునిశ్చయముగా స్వారాజ్యమును స్వాతంత్ర్యమును చేతులార నొసంగియుందును. నేనిప్పుడేమి చేయుదును?

తిల—ఏమిచేసెదవో. తెలుపవలయునా!

ఉ॥ హిందువులెట్టులేని గణియింపకపోరు స్వరాజ్యలక్ష్మి నే
చందమునన్ స్వతంత్రమునొసంగెదో వారలకాత్మనెంచు; మా
నందముఁ జెందువారలు ఘనంబుగ; నాగతిగాకయున్న, వా
రందుదు రాత్మరాజ్యము దామంతట; నట్టులనుజ్ఞసేయుమా॥

భర—నాయనా! తొందరపడెదవేల? విక్టోరియామహారాజ్ఞి సర్వవిషయముల నెఱింగిన విజ్ఞానవతి. మనయిచ్చవచ్చినట్లొనర్పుకొమ్మని యెలవచించును? తనకుమారుల నంతమాత్రము సన్మార్గవర్తనుల జేయఁజాలదా?

తిల—అమ్మా! ఇంకను తొందరయే లేదనుచున్నావా?

సీ॥ అసహాయశూరులైనట్టి నీపుత్రికులనిఁదాల్చుటే ద్రోహమైన యపుడు,
స్వాతంత్ర్యమనుమాట స్వప్నవృత్తాంతమై యనదలై నీసుతులడలునపుడు,
తినఁ గట్టుకొనలేక జననిపోషణలేక, సకతి తల్లులకుఁ గేల్సాచునపుడు,
పరమతపోనిధుల్ భారతపుత్రకు, లధములతో నైక్యమైనయపుడు,
విభవములు రత్నగర్భను విడచినపుడు, శాంతిగగనపుష్పంబయిచనినయపుడు,
ఏలతొందరయనెదవిఁక నెప్పుడమ్మ? యఖిలనాశనమైన యనంతరంబొ?॥

భార—నాయనా! మనకెప్పుడును శాంతమే విభూషణము! శాంతముఁ దాల్చినందువలననే మనహృదయములకు శాంతిగలుగును, దౌర్జన్యమును మనము ప్రకృతిసంభవించిన దాదియెఱుంగము, ఇప్పుడేల దుర్జనవృత్తి? "నావిష్ణుపృథివీపతిః" అనునూక్తి నాకుమారులందరి హృదయములయందు సుగ్రంథాలతో, బెంపఁబడినది. మనము పవిత్రహృదయులమగు హిందువులమని గర్వింపుఁడు, ఎట్టివాఁడైనను మనకుఁ బ్రభువే విష్ణువు, ఎన్నివైభవములు మనలనువిడఁ గాడిపోయినను, భక్తివిశ్వాసములు మనలంబాయనేరవు. దైవభక్తిగీతమునకన్న మున్నుగా మనము ప్రభుత్వానుభూదాయకమగు రాజభక్తిగీతమును నేర్చుకొంటిమి, తండ్రీ? నీనోట నేదురితమగు వాక్యమును రానీయకుము, ధర్మమే మనకు జయము.—

తిల—అమ్మా! అట్లనియాపేక్షించిన నఖిలనాశనమగుటలేదా?

భర—కాదు తండ్రీ! దేనికి నాశనము? భౌతికదేహమునకుఁగాక నాధ్యాత్మికమగు నాత్మకుఁగలదా! యశోభిలాషులమగు మనకుఁ గావలసిన దాత్మశాంతియుఁ గీర్తియుమాత్రమే.

దేశం.—ధన్యుఁడను, ధన్యుఁడను. భరతమాతృవచనము లతిపవిత్రములు. గోఖేలుతిలకులారా! జగజ్జననియగు భారతిపలికిన పరమార్థమును శిరసావహింపుఁడు.

తిల / గోఖే } మాతృదేవి యుపదేశమును శిరంబునఁ దాల్చితిమి.

దేశం—విక్టోరియామహారాణీ! ఇప్పుడు నీవు మిన్నకుండరాదు. ఏమందు వేని—

గీ॥ అనదయై నేడునీకడ కార్యమాత,
యగపడఁజెంది నిన్నర్థింప వచ్చెనమ్మ!
"నిన్నరక్షింతు" ననిపల్కియున్న దాన
వగుట నామెనుఁగాపాడనగును నీకు.

మరియును—

క॥ ఈరమణి భువనపూజిత
కూరిమి కేల్సాచి నిన్నుఁగోరెడు; మీదై
కూరిచి నీకరమమరెడు
భారతి యర్థించుకన్న భాగ్యముగలదే?

విక్టో—నిన్నమొన్నటి సంగ్రామమును దిలకింపఁబోవు త్రిదశులగు మీయందరితోడను విమానారూఢనై చనుదెంచి రణయజ్ఞముం గన్నులారఁదిలకించితిని అప్పటిహిందువులపౌరుషము రణోత్సాహము జయదీక్ష వేరెవ్వరియందు గాన్పించినవి? రాజభక్తులౌక హిందువులేయనియు, నా బ్రిటిషు సామ్రాజ్యహారమున హిందూదేశమే మణిప్రాసయనియు పలుమారు మీయందరితోఁబలుకలేదా? దేవేంద్రా! యుద్ధానంతరమున నాయాంగ్లేయులు హిందూజనులకొక మహోపకారముఁజేయ కపోరని, నేనుమీతోఁబలికిన పలుకులు కావా? నాతనయులును హిందువులే తనకు విజయముంజేకూర్చిరని యానందించి గొప్పయుపకారము చేసెదమని పలికినప్పుడు, నాయాత్మ పరమానందమునొందెను. కాని యానాడు నారదుఁడు భూలోకమునుండి యిచ్చటకువచ్చి నాతోడ నెకసక్కెముగా 'నాంగ్లేయులు భారతీయుల యుపకారమునకు మారుగా రౌలతు శాసనమును దయచేయించినారు చూఁడు" మని పరిహసించినప్పుడు, నేనెంతదుఃఖించితినో నీవేయెఱుంగుదువు. ఇప్పుడు భరతమాత సన్నర్థించినప్పుడు సయితము నేనేమియుజేయలేక కన్నీరు విడుచుచున్నాను. (దుఃఖించుచున్నది.)

భర—తల్లీ! ఊరడిల్లుము? నాదురదృష్టమునకు నీవేమిసేయుఁగలవు! వృద్ధురాలవగునీవు దుఃఖించుట నీపుత్రులకు శుభప్రదముకాదు.

విక్టో—(రోషముతో) ఇంకను వారికిశుభమా? ఇంకను వారికభ్యుదయమా? కన్నతల్లిమాట వినకపోడయినకుమారునకు సత్తమగతులుకలవా? హిందూదేశమును, నాప్రాణములలోనొకటిగాఁ జూచుకొంటిని. అట్టిశాంతికరమగు రాజ్యాంగతంత్రము మెకల్పటిలోభయంకర విప్లవసహితముగాఁ జేసిన దుష్టపరిపాలనము శీఘ్రముగానశించుఁగాక!

భర—[విక్టోరియానోరుమూసి] అఁ! అఁ! తల్లీ! ఎట్టిమాటలాడుచున్నావు? తగదును మానీకిది? అట్టిమాటలాడితివేని నాయాన గలదు, ఎట్టికష్టములకయిన నోర్చి నేను నీకడకువచ్చినది వారలను తిట్టించుటకుఁగాదు. వారునాకు మాన్యులు వారిని నీవునిందించినాకెంత మనస్తాపముంగూర్చితివో తెలసికొనలేకున్నావు! నాకెంతటికష్టకాలమైనఁ బ్రాప్తించుఁగాక! నీపుత్రులును సుఖులగుటయే నాయభిమతము. ఆంగ్లేయ సామ్రాజ్యము నశింపవలయునని నాయభిప్రాయముగాదు. నాకుమారులయాశయముమకాదు.

తిల—ఏటికీరాద్ధాంతములు? ఏటికీచర్వితచర్వణములు?

ఉ॥ కాలమతిక్రమించె చనగావలెనెండియు నార్యధానికిన్
జేలలీలమీరు విలపించినఁ గార్యముమంతయున్నదే?
తాళఁగఁజాల మింక; భవితవ్యము తేల్పుఁడు గాంధియొక్కఁడే
చాలఁడు; నేనునిందుమనఁజాల; జనింతుమరొక్కజన్మముక్

ఉ॥ భారతమాతయెన్నియొ దినంబులనుండియు నాశతోడ, "వి
క్టోరియ మేలుసేయు చనఁగోరెదనామెను గాంచ"నంటచే
ధారుణిలోన నేనునవతారసమాప్తము జేసివచ్చితిన్
భారములెన్నియోగలవు; వానినిఁదీర్పఁగఁ బోవఁగావలెన్॥

దేశం—నిజము, తిలకుమహారాజా! నిజము.

గీ॥ ధర్మకర్మ సంస్థాపనార్థంబుయుగము
యుగమునకు జన్మమందు నయోనిజాత
పరమపూరుషుచిత్స్వ రూపములు గారె?
నీవు గాంధి గోఖేలాది దేవసములు?
విక్టోరియా మహారాణీ! ఇందులకు నీవేమనియెదవు?

విక్టో—ఏమిచెప్పఁగలను?

చ॥ భరతధరాతలంబు పరిభావితవైభవ సౌఖ్యలీలనా
కరములనన్న వేళల నఖండదయారసమొప్పఁబ్రోచితిన్

తరుణము తప్పిపోయెను; విధితప్పెను; గాలముక్రిందు మీదుగాఁ
దిరిగెను; హిందువుల్ శమనిధింజరియింపుడు కార్యసిద్ధికై

తిల—నీనోట నాపలుకులు వినవలయుననియే యింతకాలము వేచియున్నారము. ఇఁకనిప్పుడా?

గీ॥ భరతసామ్రాజ్యమున సంభవంబునంది
నట్టిద్రోమయు నిఁకకౌర్యంబుఁ గనును.
ప్రకృతిగతిచేత నొక వత్సరంబులోన
నార్యధానికి నిఁకస్వరాజ్యంబు వచ్చు ॥

విక్టో—తథాస్తు అట్లేయగునుగాక!

భర—నాయనా! స్వరాజ్యమువచ్చుననిపలికితివి. నాకానందమే. అందులకేమిచేయఁదలంచిమీరిట్లాడుచుంటిరో నేనెఱుంగవలదా! ఎట్లుస్వరాజ్యమువచ్చుట! ఏదిభావికర్తవ్యాంశము? ఆంగ్లేయసామ్రాజ్యముతోడ నెట్టిసంబంధమునుఁగలిగించుకొందురు! మహాభయంకర శాసనమునఁ బ్రపంచము నల్లకల్లోలము చేసిన కెయిజరు హూణబలంబులచే బరాభూతుఁడయిన వృత్తాంత మేమరవలదు సుఁడీ!

విక్టో—అమ్మా! ఎట్టిసంబంధమయిన నేమి? నీకుస్వరాజ్యముగదా కావలయును!

భార—విక్టోరియా మహారాణీ; ఎంతమాటాడితివి? కేవలము స్వరాజ్యమువచ్చుటే నామతము కాదు. తదుద్యమ ముభయనిర్బాధకమై శాంతిదాయకమై దౌర్జన్యరహితమైయున్నప్పుడే నేనానందింతును.

గోఖే—అట్టియుద్యమ మేమియున్నది?

తిల—తదుపదేశ మీదేవేంద్రునివలననే కావలసియున్నది

దేవేం—నాకొక్క సదుద్దేశము తోచుచున్నది. అది విధివిహితమును భగవదభీష్టమును నని నాయభిప్రాయము.

భర—ఏదది?

దేవేం—

సీ॥ ప్రభువులతోడ సంబంధములను మాని, దౌర్జన్యరహితులై తనరవలయు
నధికభాషా వ్యవహారవేషంబుల, మనసనాతనవిధు లూనఁగవలయు
జాతీయవిద్యకై సర్వకళాశాలలను దేశమందెల్ల నునుపవలయు
న్యాయంబు గ్రామపంచాయతీ సభలలోఁ గలుగ మీరటవానిఁ గాంచవలయు
నీచత విదేశములకుఁ గేల్సాచఁబోక,
సకలవస్తువుల్ మీరె చేసికొనవలయు
నీ సహాయనిరాకరణాశయంబె
శాశ్వత స్వరాజ్యము మీకొసంగఁ గలదు.

భర—బాగు. దేవేంద్రా! బాగు చక్కనియుపదేశముఁజేసితివి! పుత్రులారా! ఆలకించుచునుంటిరికదా! ఈసహాయనిరాకరణవ్రతము నవలంబించి నాకు స్వతంత్రమును స్వరాజ్యమును నొసంగెదమని యిప్పుడే బాసలుచేయుఁడు.

గోఖే—ఈసహాయనిరాకరణ మార్గమునకుఁదప్పితి నేని తల్లీ! నీపాదములకుతప్పినట్లే
[ప్రతిజ్ఞచేయుచున్నాఁడు]

తిల—ఈసహాయనిరాకరణమార్గమునకుఁ దప్పితినేని తల్లీ!— నీపాదములకుఁ దప్పినట్లే
[ప్రతిజ్ఞచేయుచున్నాఁడు.]

విక్టో—ఇదినాకుపరమాంగీకారము. హిందువులకు సహాయనిరాకరణ మార్గముననే శీఘ్రముగాస్వరాజ్యము లభించుఁగాక!

దేవేం—తల్లీ! భరతమాతా!

మ॥ ధనవంతుల్ బహుదార్ఢ్యవంతులును విద్యావంతులున్నీదునం
దనులేకార్యమునైనఁ గానికడుచిత్తస్థైర్యముం బూని, మే
లనఁగావింపఁగలారు; నేటిఘనకార్యం బెట్లొ నెగ్గించి, నీ
మనమాహ్లాదయుతంబు సేయుదురు సుమ్మా! భారతీయాంబికా।

విక్టో—నిశ్చయముగా వారంతటివారేయగుదురు.

భర—మీయాశీర్వచనబలంబు సరిగానుండు నేని నేను ధన్యురాలనే యయ్యెదను.

విక్టో—అమ్మా! నీవెప్పుడును ధన్యవే! నేనీదుఃఖము నొకింతయినఁ బోఁద్రోలలేని దానవయితిని.

భర—అమ్మా! నీహృదయమున నావిచారము లేకుండుఁగాక!

తిల—దేవేశ్వరా! విక్టోరియా మహారాణీ! గోపాలకృష్ణసోదరా! ఇఁకమాకు సెలవిండు, చేయఁదగిన కార్యమనంత మయియున్నది. తల్లినిభూలోకమునకుఁ గొనిపోయి నేనును వేరొకజన్మముందాల్చెదను.

[తెరలో]

[కోలాహలానంతరమున "జయము గాంధీమహాత్మునకు జయము, సత్యాగ్రహమునకు జయము" అని]

దేవేం—[తెరవంకఁజూచి] మాతలీ! ఆకోలాహల మేమి?

[మరల తెరలో]

మ॥ ఘనసత్యాగ్రహదివ్య దీక్షనవనిన్ గాంధీమహాత్ముండొసం
గ్రినినా సవ్వడి సర్వలోకములదూరీభూతసర్వాఘమై
ఘనమై వ్యాప్తముఁ జెందె దేవతలు దీక్షంబూనియున్నారలో
యనఘా! మీరునురందు చూతముజనాహ్లాదంబు భూమండలిన్.

మరియును, గాంధీమహాత్ముని వచనప్రకారము చతుర్దశభువనములును నేడు సత్యాగ్రహవ్రతము గావింపవలయునని గురువులగు బృహస్పతి యాజ్ఞ.

దేశం—ఆహాహా! వింటిరిగదా! గాంధిమహాత్ముని దివ్యసంకల్ప ప్రాబల్యము అమ్మా!
భరతమాతా! సత్పుత్రులంగన్న నీవే తల్లివి. నీదే జన్మము నీదే భాగ్యము.

చ॥ వగవకు; మూఁడునూరులగు వత్సరముల్ భవదీయ జాతికా
సుగమగు రీతి దుష్టములు నూరులు మూఁడును దాఁటె నేటితో
వగణిత పూర్వవైభవ మహత్త్వరలక్ష్మి వరించు నిన్ను, భూ
గగన దిగంతపూర్ణమయి కన్పడు నీదు యశోవిలాసముల్.
మనమందరము గురువులయానతి ప్రకారము సత్యాగ్రహ వ్రతదీక్షం బూని భూ
లోకచిత్రములం జూడఁబోవుదము రండు.

తిల—అట్లే కావింతము.

గోఖే—[తిలకుం గౌఁగలించుకొని] సోదరా!

గీ॥ అవనినున్న దినాలనత్యంతఘనమూర్తి
వని యెఱుంగక కొన్ని కార్యములలోన,
నిన్ను నోనాడియుంటి మన్నింపుమయ్య
ఎరిగి యెట్లేడ్చితినో దైవమే యెఱుంగు.

తిల—సోదరా! ఇది యట్టిమాటలకుఁ దగిన తరుణము కాదు. అందరిదోషములు మాతృ
నామ సంస్మరణముతోఁ దీరిపోఁగలవు. కావున జాతీయగీతము నొక్కసారి
పాడుదము.

[భర॥ తప్ప అందఱు పాడుచున్నారు.]

సుజలాం సుఫలాం మలయజశీతలాం సస్యశ్యామలాం మాతరం॥ వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకితయామినీం ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం-
సుహాసినీం సుమధురభాషిణీం సుఖదాం వరదాం మాతరం॥ వందే॥

త్రింశత్కోటి కంఠకలకల నినాదకరాళే
ద్వాత్రింశత్కోటి భుజైర్ధృత ఖరకరవాలే
కథయంతి జనాస్త్వాం - కథం మాతరబలాం
బహుబలధారిణీం — నమామితారిణీం - రిపుదళవారిణీం మాతరం॥

వందేమాతరం.

[అందరు నిష్క్రమింతురు.]

ఇది
శ్రీ భద్రాచల పురవాసియు, సుజన విధేయుండును నగు సోమరాజు
రామానుజ రావుచే రచింపఁబడిన స్వరాజ్యరథ మహానాట
కమున "తిలకురాయబార" మను ప్రథమాంకము
సంపూర్ణము.

శ్రీరామసహాయం.

స్వరాజ్యరథము.

ద్వితీయాంకము.

[ప్రతిజ్ఞా షౌకతాలీయము.]

[తరువాత, షౌకతాలి క్రోధముతో ప్రవేశించుచున్నాఁడు.]

షౌక—

శా॥ మాయావాక్యములాడి, వేడి, మముసంగ్రామంబునందింపి, యే
మోయాశల్వెలయించి దిగ్విజయ సమ్మోదంబు ప్రాప్తింపఁగా
మాయిస్లాము మతంబు భగ్నమొనరింపం బాలుపడ్డట్టిదే
తేయుల్మ్రగ్గకయుందురే ముసలమాన్వర్గంబు హర్షింపగన్!

పర్తకమిషంబున భరత దేశముం బ్రవేశించి తుదకు మాపైఁ బ్రభుత్వము వహిం
చినను,భక్తింబఱపి—సహాయులమైన మా రాజభక్తికిఁ గలిగిన ప్రతిఫలముం దలంచుకొనిన
చో నున్మాదము కలుగుచున్నది.

సీ॥ రణరంగమున కనిచనిన సైనికపదధూళి యింకను దాదితొలఁగలేదు.
ధనహీనులైన హైందవుల యుద్ధఋణాల భారి వారలకింకముట్టలేదు.
భారతీయులరక్తవాహిను లారణభూమి నింక నింకిపోవలేదు.
రణభూమి వెడలు ఫిరంగీల మ్రోతలు శ్రవణరంధ్రమునుండి బాఱలేదు.
సత్యమూర్తియాలాయుడు జార్జిగారి వరము లింకను మాయది వదలలేదు
కాపురేయింతలో ఖిలాఫతు సమస్యకలుమ కౌలటు కాపన్నాఁడు గమాకు

అవునవును సందేహ మెందులకు? ఇదియంతయు ... కరుణా ...హాత్ము
ఫలితమే! ఒకరి నేలననవలయు ఆహా ప్రభుత్వము వారియారట ఫు మాట ... రయా
నుకూల ప్రవర్తనము—స్వలాభ పరాయణత్వము— ననుభవించి యని యవిఁ ... ఱుం
టిమి? ఇంకను వారివలననుపకారము గలుగుననునాశగలదా?

సీ॥ భారతీయులకు భూపాలనశక్తియే కుదరలేదని పల్కి కొన్నివాళ్లు
మీ యోగమె! భారతీయులందరకట్టి శౌర్యమే లేదంచు కొన్నివాళ్లు
ముందుమీ సంస్కారములు జయించిన చూచు కొందమా వైనంచుఁ గొన్నివాళ్లు
ఇదిగో మీకైకమత్యమేర్పాటగును మీదుగోలమాస్పదమంచు గొన్నివాళ్లు
కల్లమాటలఁ గాలంటుగడిపినారు, యుద్ధమంత మైనందాక నూరకొంటి
యిప్పటికి సైతముపకారమెఱుఁగకున్న, నాయుధసమానములు గోలుపోయినాము.

ఓహిందూమహమ్మదీయ సోదరులారా! అందఱు నేకముగఁ డుభరతమాతస్వారాజ్యమున పేక్షించుచుమన వాకకాశతోఁ జూచుచున్నది! ఇంకను సంశయపిశాచంబునకు లోనై పారతంత్ర్యమునం జిక్కి బానిసలయియుండఁ దగదు.

సీ॥ హిందూముసల్మానులందు భేదములేదు కలసియొక్కటిగాఁగ నిలువరయ్య
అతివాదమితవాదమను భేదములు లేవు నవయుగ మేతెంచె నెడువరయ్య
బ్రాహ్మణాబ్రాహ్మణ వైరంబునణయింప పురుషస్వరూపము లూనరయ్య
అఖిలసోదరభావ మారవిమనకైన యవమానశిఖి వేగనార్పరయ్య
వరతురుష్కులకగు ఖిలాఫతు సమస్య, మరణముల దాక హిందువుల్ మఱవఁగలరె?
పురుషులై సత్కులంబులఁ బుట్టలేదొ? ద్రఢిమచాలదొ పూర్వహైందవులు కారొ?

ఇఁకను మన మెంతకాలము శాంతమున నోర్చియుండఁగలము? చిరకాలమునుండి పరాభవదుఃఖము, దారిద్ర్యదుఃఖము, నస్వతంత్రదుఃఖము, శరీరమునందలి రోమరోమకూపముల, నిండియుబికి, యుప్పొంగి, యిప్పుడు బయటికి ప్రవహించునుండగా నింకం తకాల మోర్చియుండగలము?

సీ॥ దేశంబుదారిద్ర్యదేవతపాలైన, నోరెత్తగా లేకనూరకొంటి
మంత్రిగారాడిన మాటలు నీటిలో మూటలైనను నోరుమూసికొంటి
ధనమెంతసీమకు తరలుచున్నను చూచిచూడక, ప్రభుభక్తి చూపియుంటి
వారెంతమనల నగౌరవించిన ప్రభుత్వమువారనుచు శాంతిఁ దాల్చియుంటి
నంతకంతకు దౌర్జన్యమధిక మయ్యె రాజ్యమంతయు రాక్షసరాజ్యమయ్యె
మామతము గూడ నేటికి మంట గలసె నికసహింపను సహియింపనిక సహింప

మీరందరు నాంగ్లేయుల భీతిల్లినిలచినచో — నేనొక్కండనే, స్వరాజ్యంబు నేర్పరచెద! — దే వాలకింపుడు.

హైందవ రాజ్యరక్షణమహాఘనకార్యము నొక్కమూర్తిపై
నందున ఖిలాఫతుసమస్యను వేరొకమూర్తిపైన నీ
హైందవ తుర్కుల సుభటాంచిత పాలిచెలంగఁ దాల్చి — శౌ
రించిన షౌకతాలి యరులందరనొంచు స్వరాజ్యసిద్ధికై

[అంతలో]

"వత్సా!—తాళుము—తాళుము"—

షౌక— [వినివిస్మయముతోఁ] ఆఁ! ఏమిది? భరత సామ్రాజ్య సంరక్షణకృతప్రతిజ్ఞుండనైన నన్ను నెవ్వరు వారించువారు?— ఊఁ! ఎవ్వరయిన నేమి?—[తెరవంకఁ జూచి] "తాళుముతాళు"మని శాంతి నను సంధించు నోపూజ్యుఁడా] ఇటువినుము!!—

ఉ॥ శాంతమటన్న పల్కు పలుసారులు వింటిని జన్మమాదిగా
నంతము దాపురించు సమయంబు ఘటించెను నేడుగావనా
పంతముఁ జూపుచున్ నిటుపై ననిదాల్పదలంచినాడ! లో
కాంతము సంఘటిల్లినను గాంచను వేరొక దారి;—యుద్ధమే

శత్రుభీకరచుగునో ఖడ్గమా! విఘ్నములకు భీతిల్లఁబోకుము! ఇప్పుడే చక్కని దారగింపఁగలవు!—

[పోఁబోవును.]

గాంధీ— [సత్వరముగఁ బ్రవేశించి,] వత్సా! తాళుము! తాళుము—

చ॥ గురుతరకార్యఘాతుకము; క్రూరవిరోధిజయాస్పదంబు—భీ
కరజనమారకంబు నఘకారణ మార్గజనాహితంబు బం
ధురతరదుఃఖకారణము ధూర్త గుణప్రజమూలకంబు స
త్వరము విసర్జనీయము భవంబగుఁ గ్రోధము మాను సోదరా॥

షౌక—ఓహో! ఏమి భాగ్యము!— గాంధీమహాత్ముఁడే నాకుఁ బ్రత్యక్షమయ్యెను!— మహాత్మా! నమస్కారము!

గాంధీ—విజయప్రాప్తిరస్తు! సోదరా! నీవింత తొందర పడితి వేమి? క్రోధము సకల కార్యనాశనహేతుభూతమని యెఱుఁగవే?

షౌక—మహాత్మా! క్రోధమునం గాక— మనకిఁ గలిగిన పరాభవానలము నెట్లు చల్లార్చుకొమ్మని పలికెదరు?

గీ॥ అలఖిలాఫతు నాశన, మంతకంటె
నమృతలాయదు జార్జి వాక్యాళిమిగుల
భగ్గు భగ్గున నిలువెల్ల మండఁజేయ
శాంతి మెదలోనఁ దాల్ప నసాధ్యమగునె?

మరియు నో మహాత్మా!—

గీ॥ జాతమా! మహమ్మదీయవంశంబునందు,
కృతపరాభవమా! భరియింపరాదు;

కార్యమా! రిపునాశ విశ్వప్రకాశ,
మనఘ! శౌకతాలికి శాంతమమరు టెట్లు?

గాంధీ—[తనలో] ఓహో!— ఈతని హృదయమంతయుఁ గ్రోధరసపరిపూర్ణమయి యున్నది! ఎటులయిన శాంతిమార్గమునకుఁ ద్రిప్పవలయును. [ప్రకా] వత్సా శౌకతాలీ!!

గీ॥ నూఱుపుర నొక్కపెట్టున నగ్గిసేయు
పశుబల మంటనే "శౌకతాలి" యనెడు
పేరు చెందితి కానినో వీరవర్య!
శాంతమున క్షాత్రవంబె, నాశంబునందు!॥

నీ వీరత్వము నాలోచింపలేను.

తే॥ రిపునైనఁ బ్రేమఁ జూడుము;
అపకారికైన వలవ దపకృతి సేయఁ
నెపమేమి లేక వారల
కుపకారమె సేయ వైరముడుగును కుర్రా!

శౌక—అయ్యయ్యో! మహాత్మా! నాకిట్టి వినాశదాయకమగుహిత ముపదేశించుచుంటిరేమి? ఇట్టి శాంతము మూలముననే ప్రారంభమునుండియుఁ జెడితిమి! ఇంకను శాంతమనుచున్నారా?

గాంధీ—కుమారా! శౌకతాలి!! విజయలాభప్రదమై యనన్య దుస్సాధ్యమై పశుబలప్రధానయోధాగ్రేసరభీకరమై స్వరాజ్యసోపానమగు శాంతి మార్గమును వినాశదాయకమని పలికెదవేమి? చూడు—

సీ॥ చలపట్టి రాక్షసేశ్వరులు శైలంబులమించిన, కరులఁ ద్రొక్కించినపుడు
బలిమిఁ గాళ్ళసేతులు బంధించి సాగరం బులలోనఁ బలు మాఱు ముంచినపుడు
బలువైన గదలచేఁ బడ మొత్తి భగభగ మండెడు నగ్నిలో మాడ్చినపుడు
గురుతరోన్నత మహాగిరి రాజమునుండి యాడ్చి భూతలికిఁ ద్రోయించినపుడు
క్రోధమింతైన నాత్మలోఁ గూర్చక, సత్యమార్గాన సంపూర్ణ జయమునంది
నట్టి ప్రహ్లాదు సత్యాగ్రహము నేడు మార్గదర్శంబు భరతసామ్రాజ్యమునకు—

శౌక—[illegible]గ్యా! హి[illegible] మ్మదీయ సమ్మేళనమహా కార్యంబుఁ గావించి పుణ్య[illegible] కట్టుకొని మహాత్ముఁడవు, వారిపరాక్రమము నెఱింగిన సోదరుఁడవు! [illegible] మాపరాక్రమమున విశ్వాసము సన్నగిల్లెనా?

మ॥ వినుఁడీ!— భారతమాతృసాక్ష్యముగ నావీరప్రతిజ్ఞాధృతిన్
ఘనబుద్ధి వ్యక్కానునేను; మాదగు నహంకారాగ్ని యే యగ్నిగా

నెవరేనట్టి స్వరాజ్యమే ఫలముగా; నీవే యుపద్రష్టగా
రణయజ్ఞం బొనరించెదన్ విమతదౌర్జన్యం బెయాజ్యంబుగన్

గాంధి—[చెవులు మూసికొని] హరి హరీ! పాప ముపశమించుఁగాక! నాయనా! ఇంకను నా చెవులకు దౌర్జన్యమార్గము నే యుపదేశించుచుంటివా! నీవు మహావీరాగ్రేసరుండవే యగుదువు. నీసోదరులగు ముప్పదిమూఁడుకోట్ల భారతీయులును దురుష్కులును మహావీరులే యగుదురు; కాని భారతీయులు బాహుబలశాలురని వినుటకన్న నాత్మబలముఁగలవారని వినుట నాకు పరమానందము. ఆత్మబలము నెదుట పశుబలము తృణప్రాయముగాదా?

ఆ॥ హైందవులకు పశుబలాపేక్ష తొల్లిటి
మతము గాదు పూర్వమతము శాంతి
యాత్మబలము లేని యసి చాలఁ జేల?
శాంతివలనఁ గలుగు జయమె జయము.

ఇంతేకాక!— నాయనా!

సీ॥ కనక కశ్యపుఁడునుఁ గంసుండు తొల్లి క్రౌర్యంబునఁ గాంచి రేయభ్యుదయము?
క్రౌర్యాన నఖిల సామ్రాజ్య మేలఁగ నెంచి యన నెపోలియ నేమియనుభవించె?
మొన్నటి సంగ్రామమునఁ గ్రౌర్యమే పూని కైజ రేఫలితంబు గాంచినాఁడు?
శాంతిఁ బూనక స్వరాజ్యంబుఁ గావలెనను సైర్లాండు సత్ఫలమందినదియె?
ఎపుడు క్రౌర్యావ జనులపై కత్తిపట్టి, కనరు విజయంబు నే దొరతనమువారు
శాంతిమార్గాన వర్తింపఁ జాలునెడల, భూరివిజయంబు మనకె చేకూరునయ్య.

ఇందొక్క పరమార్థము గలదు. దాని నాకర్ణింపుము.

సీ॥ దౌర్జన్య భావంబుఁ దాల్చినవారలే పరమక్రూరులు నిశాచరులుగాఁగ
సత్యాగ్రహ వ్రతాచరణంబు సల్పు నీ హైందవుల్ ప్రహ్లాదులై చరింప
నవమాసములకు నుద్భవమందు సామ్రాజ్యకార్తియే నరసింహమూర్తిగాఁగ
భరత స్వారాజ్యసంప్రాప్తి లభించుటే ప్రహ్లాద మోక్షభావంబు గాఁగ
నఖిల హైందవ జనముల కందరాని, విమల ప[illegible] లాభ మిపుడు లభించునయ్య
తెలసి సన్మార్గదూరులై మెలఁగువారు, దారుణవి[illegible] తథ్యమయ్య

శౌక—[హర్షముతో] ఆహాహా! వినరాని పరమార్థమును వింటినిఁ గదా! మహాత్మా! అట్లయిన నా ఖడ్గము నొరలోనుంచి సాత్విక నిరోధవ్రత మవలంబింప వచ్చినదేనా

గాంధి—ముమ్మాటికి నవలంబింప వలసినదే! నీవే కాదు. సకల భారతీయులు నిప్పుడు సత్యాగ్రహ వ్రతముం దాల్పవలయును. భారతీయుం డెవ్వఁడేని యీ స్వరాజ్య లాభమునకు గత్తిఁ దాల్చుట సంభవించెనేని నా భారతీయ[illegible]త్వముం

పాలింతును. భారతీయుఁడనను గర్వంబు మానెదను. భారతీయులయెడఁ గల
ద్వేషంబు మానెదను. భారత సామ్రాజ్య ప్రయత్నంబు మాని కాలాంతర
ముల గాపురముండి మునివృత్తిం బూనువాఁడ. ఇదియే నా దృఢవ్రతము
నాయనా! శాకతాలీ! బయలుదేరుము. ఇప్పుడే సహాయనిరాకరణ తత్వము
మనసోదరులకు బోధింపవలయును. బయలుదేరుదము రమ్ము.

శాక—మహాప్రసాదము,

గాంధి—[బిగ్గరగాఁ గంఠమెత్తి].

సీ—జానెడుపొట్టకై—దాసత్వముఁబూని జోగులైనట్టి యుద్యోగులార!
న్యాయంబు వేర నన్యాయంబుగా పేదవారిఁ జంపెడు న్యాయవాదులార!
అరసి సేవకవిద్య యనువిషంబును నేర్చి వ్యర్థులైనట్టి విద్యార్థులార!
హూణనాగరికత కుప్పొంగి సిరినెల్లపరుల పాలొనరించుపందలార!
నేనుమీసోదరుఁడ మీకనేకమార్లు ప్రణుతులిడెద సర్కారు సంబంధములను—
మాయనాగరికత లింకమానరయ్య యంచితస్వరాజ్యము లభియించుమీకు॥—

సోదరా! శాకతాలీ మనమింకను సంచరింప వలసినప్రదేశములు గలవు రమ్ము—

—[అందఱును నిష్క్రమింతురు,—

ఇది

శ్రీ భద్రాచల పురవాసియు, సుజన విధేయుఁడును నగు సోమరాజు
రామానుజ రావుచే రచింపఁబడినస్వరాజ్యరథ మహానాట
కమున “ప్రతిజ్ఞాశాకతాలీయ ”మను ద్వితీయాంకము
సంపూర్ణము.

శ్రీరామసహాయం

స్వరాజ్యరథము

తృతీయాంకము.

(పాంచాలీపరాభవము.)

[ప్రవేశము. అమృతసరమున నొకపౌరుఁడు.]

పౌరు—[తనలో] హా! పరాత్పరా! దీనబంధూ! పంజాబు రాజ్యలక్ష్మికెట్టి పాట్లు సంకల్పించితివి?

సీ॥ బాలాబలా విలాపంబులే నేఁడు కర్ణములకు రామమంత్రంబులయ్యె
జనసంకులములైన జనపదస్థలు లోకగంటలోపీనుగు పెంటలయ్యె
జలియనువాలా విశాలప్రదేశంబు ముద్రితరక్తసముద్రమయ్యె
అమృతసరంబైనయమృత సరంబెల్లభారతీయుల మహామారియయ్యె!
ఖలుఁడు డయరునకధికార గర్వమాయె, భారతీయుల కెంతటిపాపమాయె
శాంతిపాంచాల భూరమకంతమాయె, కరువుమనకాయె రిపులకు కాలమాయె

హరిహరీ! ఈవంక నెంతదారుణము జరుగుచున్నది. [నలువంకలఁజూచి] అయ్యయ్యో! ఈవంక నేయన నేల? నలువంకల నాంగ్లేయ దౌర్జన్యములును శతఘ్నీభయంకర ధ్వానంబులును, భారతీయసంక్షోభమునే తోఁచుచున్నదిగదా! ఓడయరాసుర పరివారములారా!

సీ॥ కొరడాలఁగొట్టి, ముక్కోణంబులఁగట్టి శిశువులఁబ్రహరించు చెనటులార
పడతుకలను మానభంగంబుఁ గావింపఁ బొల్పెడు మానవపశువులార
మానవధర్మంబు నూనకేజనులపై గుండ్లు ప్రేల్చెడు మహాక్రూరులార
అసమగౌరవనీయ హైందవప్రముఖులఁ బరిభవించిన యట్టిపాపులార
పాపిడయరుని శాసనబలముచేత, దురితకర్మమొనర్చిన కులువలార!
మసలుచున్నవి లెంక మామానసములు, శీఘ్రముగ ప్రతిఫలముఁ గాంచెదరుగాక!!

[తెరలో ఫిరంగులు పేలును.]

హా! హా! ఇదియేమివిపరీతము!! పురజనులనందర నొక్కగుంపుగానుండ మార్గములరికట్టి కఠినాత్ములయిన యాంగ్లేయ సోల్జరులునిర్ఘోషలగు మాభారతీయులపైనెట్లుఫిరంగులుకాల్చి సంఘమరణముం గూర్చుచున్నారో! అకటకటా? నేను దీనినిచూడలేను చూడలేను,

—[మరలఁదెరలో]—

నిలుఁడు. నిలుఁడు—మార్గమున నిలుఁడు—

పౌరు—[భయముతో] "నిలుఁడు నిలుఁ"డని యెవ్వఁడో యిటువచ్చుచున్నాఁడుబోలు హా! చచ్చితి; చచ్చితి; వాఁడుడయరాసురుఁడో—యోడ్వ్యయరాసురుఁడో యయియుండురు

—[మరలఁదెరలో]—

నిలుఁడు—మహానుభావులార? ఒక్కక్షణమునిలుఁడు. నాకామార్గముంజూపుఁడు. నేనురత్నదేవియను దానను నాహృదయేశ్వరుండీ కల్లోలమున నేమయ్యెనో తెలియఁజేయుఁడు.

పౌరు—[తేరిచూచి] అమ్మయ్య! ఇప్పటికి భయవివర్జితుండనైతిని— ఒకతరుణీ శిరోమణి మ్లానవదనముతో, విషాదరోషంబులు మూర్తినిధరించెనో యననిటువచ్చుచున్నది పాపమీయామె యెవ్వరోకదా!

గీ॥ పరులు తనభాగ్యము హరించిబాధసేయ,
తనయులనుఁ జేరుభారతజనని యేమొ?—
పరిభవానల దందహ్యమానసయగు,
లలితపాంచాలసామ్రాజ్య లక్ష్మియేమొ?—

—[తరువాతరత్నదేవి ప్ర॥]—

రత్న—[తనలో] కడుదూరము సాహసించి వచ్చితింగదా! నాహృదయేశ్వరునిజాడ నెవ్వరినడుగుదును? నేటి యాంగ్లేయుల మహా దౌర్జన్య కార్యములంగన్నులారవీక్షించు నీప్రకృతి యేనాకు సహాయము కావలయును—

సీ॥ పలుఫిరంగీ శబ్దములసవ్వడికిభీతిఁ గాంచి ఘోషించు దిక్కాంతలార!
కనులారసుతుల చావునుఁ గాంచియతిభయంబునుఁ జెందికంపించుభూమిదేవి!
మాపరాభవమెంచి ఒడమటిదీవిపైఁబగఁ బూనియేగెడు భానుదేవ
ప్రజలరక్తంబుపైఁ బడెడునస్థితిమేఘచ్ఛన్నమూర్తివౌ గగనదేవ!—
నిధనమొనరించు పలుఫిరంగీల నడుమ, భారతీయులవేల శవాలనడుమ,
చూడవచ్చితి నానాథుఁజూపి పోర దీనురాలను ననురత్నదేవియంద్రు!!—

హా! దైవమా! నిర్భాగ్యనగు నాయార్తనాదముం బ్రకృతియు నాలకింపదయ్యెనే.. ఇప్పుడెవ్వరినిఁబ్రార్థింపవలయు? గఢీలుగఢీలుమని మహాభయంకరముగా ఘోషించు నీఫిరంగి శబ్దములును— కఠినపాషాణములనైనద్రవింపఁ జేయునీ బాలాబలా విలాపంబులును, నడుగడుగునకును, కాలికిఁదగులునీ మృతకళేబరంబులును నాగుండెలవియఁ జేయుచున్నవి ఆహా! ఈవంకనెంత దారుణము జరుగుచున్నది— ప్రపంచజ్ఞానము నెరుంగని యేడేండ్ల చిఱుతవాని మూకొక్కవణమునకుఁగట్టి— రాక్షసులంబోనిసోల్జరులు తమభయంకరకశాఘాతంబుల బాధించుచున్నారు— హా హైందవబాలకా! నీప్రాణములను నేటిదురంతములందు దయరమురునకు బలియిచ్చుచుంటివా! తండ్రీ! నీవుజీవించియున్న నెట్టిమేధానిధివగుదువో- ఎట్టిశూరుఁడవగుదువో- నిన్నుఁగన్నతల్లి యెచ్చటనున్నదోకదా!- హా! హా! మూర్ఛిల్లిన బాలునకు నోట నీరువోసి తిరిగి లబ్ధసౌజ్ఞుఁడగువానిని బాధించుచున్నారు! ఇంత దౌర్జన్యమెక్కడనున్నది?- [వేరొకవంకఁ జూచి] ఇదియేమి విపరీతము!- కటకటా! సుకుమారులగు నీజనులనందరను పాములనువలె నుదరములపైఁ బ్రాకించుచున్నారు. నడువలేమనిన మరియు బాధించుచున్నారు- ఓపరాత్పరా! నీవెక్కడనున్నావు? ఇంకెప్పుడు వీరిని సంరక్షించెదవు?- దుష్టశిక్షణ శిష్టసంరక్షణార్థము దశావతారధారివగుట నృతమేని [ఇంకొకదెసఁ బరికించి] ఔరా! గౌరవాగౌరవ విచారణపరిత్యాగ మొనరించి దుర్మార్గులగు సైనికులీ మహాపురుషులచే తమకు సలాములు చేయించుకొనుట కెట్లు బాధించుచున్నారో!- [ఇంకొక దిక్కుఁ జూచి] హా! హా!- ఇచ్చట మహాదారుణము సంభవించినది! ఓదేశనాయకులారా! కన్నులు మూసికొనియున్నారా! పవిత్రమగు దేశము. పారతంత్ర్యభూతంబున కప్పగించిన జ్ఞానహీనులారా! నేడు మీదేశము నెట్లు సంరక్షించుకొనగలరో యాలోచించుకొనుఁడు- పవిత్రశీలయు, మీసహోదరియునగు నొక మహాపతివ్రతాశిరోమణి నొక విదేశీయుఁడగు నీచుఁడు పరాభవింపఁదలంచి కటివస్త్రంబూడ్చుచుండగా మీరందరెందుఁ బోయియున్నారు!- అయ్యో! సోదరీ! నీపరాభవముఁ జూడలేదు- నేనిప్పుడే వచ్చి నిన్ను రక్షించెదనుండుండుము- [పరికించి] మేలు- వీరపతివ్రతా!- మేలు- ఆకల్పాంతస్థాయియగు కార్యముఁ గావించితివి! నాకుఁ బోలె నీకును గుప్తఖడ్గము గలదా!- అయ్యో!- ఇంత వెఱ్ఱిదాననైతివేమి! హిందూస్త్రీల ప్రాణములు మానములకన్న నధికములా!- ఓ పాపాత్ముఁడా- నాసోదరి మానముఁ జెరుపఁ బాల్పడిన నీచుఁడా!- ఇప్పుడామె స్వర్గమలంకరించినది! ఇంకేమి చేయఁగలవు ......ఔరా! వీరందఱును నావంకకు వచ్చుచున్నారు- ఇప్పుడు నామానంబు సంరక్షించుకొనవలయు- [కత్తిదూసి] ఓరోరి పశుప్రాయులారా! మానవాకారశార్దూలములారా! రండు- మహోన్నింబడుకలభముల ననుకరింతురుగాని- రండు- రండు.

పౌరు— [తనలో] ఓహో! ఈమె యాకృతినాకే యెంతవెఱపుఁ గొలుపుచున్నది:—

గీ॥ కన్నుదోయిని గ్రోధాగ్ని కణములురుల
ఖడ్గరుచులుదిక్కులవింత కాంతులీన,
పూరుషునిఁ బలెఁ గటిచేలమును బిగించి,
విలయకాత్యాయనీ దేవిపోలుపు దెలుపు.

[తెరలో కలకలము.]

రత్న— [ఎదుటఁబరికించి]— ఏమామహా కల్లోలము.— అజనసంకులమగు పవిత్రదేశమే జలిమునువాలాబాగయి యుండును అందేనాప్రాణేశ్వరుఁడుండియుండును ఓహో! ఎడములేకుండ నిచ్చటఫిరంగులు ప్రేల్పఁబడుచున్నవే!— ఎట్లీమహా దారుణరంగముఁ బ్రవేశింపఁ గలను? ఛీ!— ప్రాణములకై భీతియా— తుచ్ఛమగు నీగాలియొప్పుడయినఁ బోవలసినదే— కేవలమృణ్మాత్రమగు నీచర్మమెన్నటికైన బృధివిలోఁ గలసి పోవలసినదే— ప్రాణేశ్వరుని దుర్మార్గులీసరికి సంహరించియే యుందురా!— హా! పాపాత్ములారా!— మీశరీరముల నేడు జీవములుండునా!— మీదౌర్జన్యములు నిరంకుశములని తలంచితిరా!— దౌర్జన్యము— దౌర్జన్యము— పాపము— పిశాచపరిపాలనపు మహాదౌర్జన్యము— మహాపాపము— ఆఁ ఏమిది— నన్నెవరో పిలుచుచున్నారు— ప్రాణేశ్వరుఁ డేయయియుండును!— హా ప్రాణేశ్వరా!— ఇదేవచ్చుచున్నాను. మనమిద్దర మొక్కసారియే— హైందవ పవిత్రభూమిని వదలి పోవుదము— (నిష్క్ర]

పాత— [తెరలోఁ జూచి] ఆహాహా! ఏమిది? సుకుమారి యయ్యుఁ గ్రోధపరవశోన్మాదిని యగు నీరత్నదేవి భయంకరాకార ముంజూచి సైనికులందఱుం బారి పోవుచున్నారు— హా! భరతమాత! నేడు నీకెంతటి దురవస్థ సంభూతమయినది!

సీ॥ కడుపు మండిన యంతఁ గాలభైరవ మూర్తి ధరియించి వెలిపించు తరుణులుండ
కరవాలమూనకే కలపుఁ బోటున, వైరి వీరులఁద్రుంచు కవీంద్రులుండ,—
తలక్రిందుగా రాజ్యతంత్రమ్ము లొనరించు ప్రాజ్ఞులౌ రాజనీతిజ్ఞులుండ,—
భూరిభంగ మాత్రానఁ బొలియించిరిపుల భస్మముసేయు సన్మౌని జాలముండ,
ప్రముఖులగు దేశనాయకు ల్బ్రదికియుండ, భారతీయ కాంగ్రెసుసభ బ్రదికియుండ
భరతభూమి పౌరుషమింక బ్రదికియుండ, భరతమాతరో! నీకన్ని పాట్లుగలిగె?

[నిష్క్రమించును.]

[తరువాత భరతమాతయు పాంచాలియు ప్ర॥]

భర—పాంచాలీ! శాంతినందుము! నిన్ను పరిభవించిన దుశ్శాసనుఁడగు డయరున కభ్యుదయ మెన్నఁడును గలుగదు.

సీ॥ శ్రీమహాలక్ష్మియా సీతామహాదేవిఁ జెఱఁగొని రావణాసురుఁడు చెడఁడె?
పాంచాలిఁ జెఱఁబెట్టి పరిభవింపఁదలంచి సంహరింపఁబడండె సింహబలుఁడు?

దమయంతిఁ గవయఁగాఁదలచి ఘోరారణ్య భూమిఁ గిరాతుండు బూదిగాడె?
మానినీమణి యాజ్ఞసేనివస్త్రములూడ్చి కౌరవుల్ కులభంగంబుగారె?
మానినీకోప దండహ్యమానసముగ, వెడలు తీవ్రాగ్ని వంశాటవినిదహించు
నేడు వేలకొలంగి పాంచాలురంది, నట్టి పరిభవమరులఁ జొక్కాప్పునమ్మ॥

పాంచా—తల్లీ! ఇంకనాకేటియాశ? నేటినాపరాభవముంజూచి యెవ్వరు జాలినందువారు? ఎవ్వరు నాపగఁదీర్చువారు? తొల్లి పాంచాలీ పరాభవముం గాంచిన ధర్మజ భీమార్జున నకులసహదేవులు, మహా భారత సంగ్రామమాచరించి యామెకు వేణీసంహార మొనరించి ప్రియముంగూర్చిరి. నాకెవ్వరున్నారు?

భర— వెఱ్ఱిదానా! నీకెవ్వరును లేరా?

సీ॥ విజితారికోటియా లజపతిరాయఁడే, ధర్మాత్ముఁడగు ధర్మతనయుఁడమ్మ
త్రైలోక్యవిజయ సంతతబాహుశౌర్య కోవిద షౌకతాలియే భీముఁడమ్మ
స్వార్థపరిత్యాగ సత్కీర్తిఁ జిత్తరంజనదాసుఁడే ధనంజయుఁడునుమ్మ
మహమ్మదాలియు సత్యపాలుండు భారతధీరులైనట్టి మాద్రేయులమ్మ
శాంతిమార్గాన భారత సంగరంబు నేడు వెండియు జరుగుట నిక్కమమ్మ
సంగరంబున, డయరు దుశ్శాసనుండు, పరిభవము నంది శిక్షింపఁ బడుననుమ్మ
గీ॥ సతిని పాంచాలివల్లదుశ్శాసనుండు
పరిభవించినపుడు భూరివస్త్రములను,
గాచినట్టి హరియెదయాగంధియగుచు
గాచునిను రాట్నమనెడు చక్రంబుచేత

[తెరలో భేరీధ్వనులు.]

పాంచా—హా! హా! వెండియు భేరీధ్వనులు వినఁబడుచున్నవి. దేవీ! భరతమాతా నాకేదేని మరల పరాభవమురాకమున్న మన మీప్రదేశము విడచి పోవుదము.

భర— పాంచాల రాజ్యలక్ష్మీ! అవి శత్రుభేరీధ్వనులుకావు.

పాంచా— తల్లీ! మఱియేమి?

భర— మదీయ శుభసంకల్ప విజయమునఁ సూచించు భేరీధ్వనులు- మఱియును,

శా॥ స్వారాజ్యంబు స్వరాజ్యమన్నమడి నోర్వన్లేక నిర్భాగ్యులై
సారాచార మహాత్మగాంధిపయి దోసంబాడు హిందూ దురా
చారుల్గుండెలు ఝల్లనంగ వెలివక్ సప్తాంబుధిధ్వాన స
ద్ధీరోదార గభీరమై వెలసె గాంధీభీమ భేరీధ్వనుల్॥

అదిగోచూడు నీపరాభవము నాలకించి క్రుద్ధుఁడైవచ్చు షౌకతాలని శాంతింపఁజేయుచు మహాత్ముఁడగు గాంధీయిటులే వచ్చుచున్నాఁడు. మనమిక నిచ్చట నుండరాదు. రమ్ము [నిష్క్ర]

[తరువాత క్రోధముతో షౌకతాలియు, శాంతింపఁజేయు గాంధియును, ప్రవేశించుచున్నారు.]

షౌక — [దిశలఁ బరికించి బిగ్గఱఁగా] ఓహో! ఆంగ్లేయ సేనాసమూహములారా! నేను మౌలనా షౌకతాలీయను మహమ్మదీయవీరుండను. బిగ్గఱఁగాఁ జెప్పుచున్నాను వినుఁడు.

సీ॥ పాంచాలిమానంబుఁ బరిభవించినకూళ, యనదలౌ పంజాబు జనులమిత్తి
శోణప్రవాహంబుఁ జూచిన కఠినుండు, ఛెలంస్ఫర్డు ప్రముఖులస్నేహితుండు
ఒడయరాసుర విధేయుండగుఁ గుటిలుండు, రౌలతుశాసన పాలకుండు
మానవభావంబు మానిన దనుజుండు, తులువలౌ నీ సోల్జరులకు ప్రభువు,
నయిన "డయ్యరు"గారు మీయతిథిపులిష్వా, డెందు స్వాధికారము చెలాయించువారొ?
తెలియఁజెప్పుఁడు పరాభవ తీవ్రవహ్ని, నఖిలజనులు హర్షింపఁ జల్లార్చవాఁడ

గాంధి — శాంతింపుము. సోదరా! శాంతింపుము. దయారహితతీవ్రముగా దూషించెదవేమి? మానవసృష్టి మర్మము నెఱింగిన నాతఁడు మన సోదరుఁడుగాఁడా? సోదరుని దోషములను క్షమింపవలదా! తండ్రీ! శాంతిమార్గముననే మనకుఁ గార్యసాధనము కావలయునుగాని, యిట్టి దుర్జనప్రవృత్తివలనఁ గాదు. దౌర్జన్యము వినాశహేతువు. ఆంగ్లేయ సామ్రాజ్యమునుఁగాని, యాంగ్లేయులనుఁగాని దూషింపకుము. విశ్వమంతయు భగవన్నిర్మాణము.

షౌక — ఆర్యా! నేను భరించలేను — భరించలేను.

సీ॥ — పాపిసత్వరతుల్గుఁ బాలఁబుట్టినవార లెటు దయాబుద్ధి వహింపఁగలరు?
దౌర్జన్యమునఁ బ్రభుత్వం బొనర్చుచువార లెటు శాంతవృత్తి గ్రహింపఁగలరు?
సాధ్వీమహాత్మ్యంబునుసడి నెఱుంగరు, మనవెలఁదుల నెటు గౌరవింపఁగలరు?
రక్తంబు నేత్రపర్వంబగు రాక్షసు లెటుదయా బుద్ధివహింపఁగలరు?
తమకుఁ దినఁ గట్టుకొనఁ దగుదారిలేక, పరుల సామ్రాజ్యము హరించి బ్రదుకఁజూచు
మొదలు నాటిన యీశ్వేతముఖులుఁబట్టి సామవాక్యాలఁ బోవుదురా! మహాత్మ!

గాంధీ — నాయనా షౌకతాలి! పలుమాట లేమిటికి? నాహృదయ తత్త్వముం బరిపూర్ణముగా నెఱింగియు నిట్లాడెద వేమి?

గీ॥ శాంతమున స్వరాజ్యమువందఁ జాలు టొకటి
కాననంబున ముని వృత్తిఁ బూను టొకటి
గాక, మూఁడవమార్గంబుఁ గనను నేను
సర్వథా శాంతమే నాకు సాధనంబు॥

షౌక — హా! హా! — ప్రచండబాహుబలమున సరిలోకంబు నెల్ల గగ్గోలుగావించి శాత్రవంబుఁ దీర్చుకొనఁ గలిగి నవాఁడనయ్యు — నోరుమూసికొని — బలహీనుని

వలె — మానాభిమానములం బరిత్యజించిన పందవలె — దేశాభిమానముం దెగడిన ద్రోహివలె — యూరకుండవలసినదేనా? హోవిధీ! దుర్మార్గులు మాతల్లియగు భరతమాతను దిక్కుమాలిన దానిని గావించి వల వల నేడ్పించుచుండగా — పాంచాల రాజ్యలక్ష్మి మానంబు పోగొట్టి పరిభవించుచుండగా — నీకన్నులతో — విరర్థకములగు నీకన్నులతో జూచుచు నేమియుఁ గావింపలేక ఘోరము ఘోరమని యేడ్చుచుండుమని మానొసట లిఖించితివా! — [గాంధివంక దిరిగి] మహాత్మా! దీనికేమి చెప్పెదరు? —

సీ॥ ఏటేట కూడులేకే బదిలక్షల జనులన్నమో! యని సమయుచుండ —
అంబర మిమ్ముల నరువది కోటులు సీమకు ద్రవ్యంబు జేయుచుండ
నూటతొంబదిరెండుకోటులు పన్నుల మూలాన నెపుడు వసూలుగాఁగ
పారెడు రక్తప్రవాహముల్ మసకను గెలకుల మిఱుమిట్లుగొలుపుచుండ
హైందవులకు స్వతంత్రమింతైనలేక పశువులట్టుల వీక్షింపఁ బడుచునుండ
ఎపుడు మానుషత్వంబు వహింతుమయ్య! యెపుడు మనకు సౌఖ్యములభియించునయ్య!

గాంధి — నాయనా! తొందరపడకు — హిందువుల సాత్త్వికభావాంకురము మహావృక్షమగుచున్నది. అనతికాలముననే ఫలింపఁగలదు.

సీ॥ అపరాధమెఱుఁగని యన దలపైన మార్షలు చట్టమిడిన దౌర్జన్యఫలము
దోసంబులేని — కిచ్లూ సత్యపాలురఁ బురివెడలించిన దురితఫలము
సభలోన జేరిన జనులపై గుండ్లనుఁ గాల్చిన యమిత దుష్కర్మఫలము
బాలుర నబలల గోలుగోలు మనంగ బాధించినట్టి యాపాపఫలము
శీఘ్రమే డయ్యర్సెవానిఁ జెందవలయునవిన క్రోధము యుక్తకార్యంబు గాదు.
నేఁగ్రవిమీ గాంగ్రెసుసభఁ బూర్వకులయు ప్రభుత్వశేవాని క్రార్యంబుఁ జూపఁగలరు.

కాంగ్రెసుసభను గావించుటకుఁ బూర్వముగా నహింసామార్గమును పంజాబు జనులకు బోధించి వారి యాథార్థ్యము నణచి చత్తమురమ్ము.

షౌక — మహాత్మా! దొరతనమువారి యుద్దేశము — మిమ్ములను మార్గముననే బంధించుటని తోచుచున్నది!

గాంధి — సర్వసిద్ధముగానున్నాను. సోదరా! కారాగృహమనిన భయమేల? చూడుము.

గీ॥ శిష్టరక్షణదుష్టవిచ్ఛేదినాది
కార్యములకయి జన్మంబుఁ గాంచినట్టి
యంబుజోదరు జన్మస్థలంబుసుమ్ము
ప్రవిమలంబైనయట్టి కారాగృహంబు

[అందఱునిష్క్ర]

స్వరాజ్యరథము.

చతుర్థాంకము.

(రామరాజ్య స్థాపనము.)

కలిపురుషుఁడు ప్రవేశము.

కలి.—[స్వగ] ఆహాహా! ఏమివిపరీతము! ఎంతలోకలి రాజనగు నాయధికార మస్తమించినది?

గీ॥ మతములనుమార్చు; రాజ్యాంగవితతిమార్చు
జనులనడకలమార్చు; భాషలనుమార్చు
వేషములమార్చు; సంచారవిధమెమార్చు;
వింతకృతయుగమిపుడె ప్రాప్తించెనకట!

సందేహమేమి? ఇదిపూర్వులు నిర్వచించిన వేదవాక్యము!

గీ॥ అఖిలసాధుపరిత్రాణ మాచరింప,
జగతిపెలయుదుష్కృత వినాశంబుకొఱకు,
నార్షధర్మసంస్థాపన మాచరింప
యుగయుగము జన్మమందు నరోత్తముఁడు

విధిలిఖియించిన వత్సరములుఁపూర్ణములు కాకమున్నె నడుమనీయవాంతర కృతయుగము సంభవింప నిరంకుశమగు నాపరిపాలనమును నట్టేటఁగలిపెఁగదా!

సీ॥ ఏదెసఁజూచినబూదద్దపాత్రు నాకీజన్మమందిక నెఱుకఁబడదు;
నాప్రాణహితులు సురాపానలోలురు, వైరులైననుదరిఁజేరరారు;
కోర్టుల మూలానఁ గుక్షినింపుకొను నా దౌర్జన్యములకు నంతంబుఁ గలిగె;
ఉద్యోగి యాత్మలోనుండి, లంచాలచే జనులఁజంపిన సాహసంబడంగె;
సంతతంబును నాసభాస్థానములగు, మద్యపానశాలలు మటుమాయమయ్యె
పరమదౌర్జన్యరహితతత్త్వంబుకలన నరమమూర్తి యాగాంధిమహాత్మకతన!

లోకముభగవదధీనమని విశ్వసించుదుర్మతుల గర్వంబునణచి కలిమహాసామ్రాజ్యము నుసంస్థాపించి కామక్రోధలోభమోహమదమాత్సర్యములను నాపరివారకులతోడ నెల్లచో స్వేచ్ఛావిహార మాచరించుచుంటిని. నేనుచేయఁగల లీలల నేభగవంతుఁడు చేసినాఁడు? పుణ్యాత్ములఁదట్టించితి; పాపాత్ములవిభవముల నెట్టించితి; ధర్మమునుఁ బోవునాఱ నిర్మూలించితి— అధర్మపరాయణుల నందల మెక్కించితి; భగవద్దాసుల బాధించితి; సురాదాసులకు సురాధిపత్య మొసఁగితి! పాప భూయిష్టములగు పాశ్చాత్యాచార పరంపరలతోడ నాసేతుహిమాచలమును నింపి, హిందువులను దొరలనుగా మార్చితిని— ఆంగ్లేయులయందుఁ బరివేషించి హిందువుల కన్యోన్యకలహంబులు వెట్టించితి. భారతభూమిం భారతంత్ర్యమున కప్పగించితిని— భారతీయుల బానిసలంజేసితిని— అకటా! నావైభవము తలంచుకొనిన నాకే విచారము గలుగుచున్నది.

సీ॥ హిందువుల్ తురకలు హితులుగాకుండఁ, గావించి విరోధముల్పెంచినాను
భారతరాజ్యమున్పరరాజులకు నప్పగించి మేలంచు హర్షించినాను
ప్రియమార నవనాగరికులకై మద్యంబు మించు కాఫీని నిర్మించినాను
ఒక్క పాదంబుతోనున్న ధర్మంబును దయ మాలి కాలఁ దన్నినాను
భారతీయులు తమ వేషభాషలందు తెల్లవారి మోసము గతిఁ దెచ్చినాను
దేశమును నాదుపట్టంపుదేవియైన క్షామదేవికిఁ బట్టంబుఁ గట్టినాను

అట్టి మహాసామ్రాజ్యము నేటికి విచ్ఛిన్నము కావలసివచ్చినది. ఈ యేకాదశావతారమెన్నఁడో యెచ్చటనో జన్మించునని కొంచెముధైర్యముతో నుంటిని గాని యీబలహీనుఁడగు మోహనదాసు కరంచందు గాంధియే భగవదంశసంభూతుఁడని యిప్పటివఱకు గ్రహింపఁజాలనయితినిగదా!— నాపరివారమంతయు ధర్మదేవునివలనను, నాతని పరివారమగు గుర్సత్యశౌచ దయాధర్మశీలములవలనను బారఁద్రోలఁబడిరి. నాకు మాత్రమీదేశమునఁ దావెక్కడనున్నది? నేను నెక్కడకైనఁ బోవలయు.

— [తెరలో] —

హా ప్రాణేశ్వరా! కలిమహారాజా! దుర్మార్గులగు నీధర్మదేవుని పరివారముచేఁ జచ్చిపోవుచున్నాము. రక్షింపుము— రక్షింపుము.

కలి.—[ఆలకించి] ఆ! ఎవ్వరిదీయార్తనాదము!! [పరికించి]— ఆహా! ఎంతటి కష్టకాలము సంభవించినది.

సీ॥ తనకెవ్వరును నిల్వఁ దగుతావొసంగమి, దీనయై చనుసురా దేవియదిగో!
చిత్తరంజనదాసుచే తాడనములంది, యడలుఁజెందు వకాలతాంబయదిగో!
ప్రజలుకోపింప విరక్తయై యెచటికో, పోవుచుండెడు కోర్టు దేవియదిగో!
సద్ధర్మ పరులైన జనుల నేమనలేక, దిక్కుమాలిన క్షామ దేవియదిగో!

ఈదినంబాదిగ నిరంతరాధికార, భాగ్యమునకింపరగఁజెంది పరులఁగొల్వఁ
బోవుచున్నారు వీరు నా దేవులకట! దిక్కులేదయ్యె నేనెందుఁ దిరుగువాఁడ!!

నేనిప్పుడు పశ్చిమ దేశము నాధారముగాఁ జేసికొని పోయెదఁగాక! ఓ ధర్మదేవతా! ఇఁక భరతఖండము నీయధీనము చేసితిని. నీవయిన నిందాచంద్ర తారార్కముగా పరిపాలనము సేయుము.

సీ॥ దీర్ఘాయువౌ సత్యదేవతా! నీకిఁక, భారతభూమిని వదలకమ్మ!
అభ్యుదయంబగు న్యాయమా నీకిఁక విమలార్యసంతతి విడువకమ్మ!
శ్రీరస్తు శుభమస్తు శీలమా నీకిఁక భారతీయులయందఁ బాయకమ్మ!
నిరతజయోస్తు సత్కరుణమా నీకిఁక విశ్వహైందవతతి వీడకమ్మ!
ధర్మమా నీవు గాంధి యాధారమయ్యె కామమా క్రోధమా మీరు కదలిరండు
ఇన్ని నాళ్ళు నినువీడి యేగుచుంటి భరతమాత! నీకొక నమస్కారమమ్మ!

[నిష్క్రి]

[తరువాత భరతమాత ప్రి]

భర—గాంధీమహాత్ముని కరుణావిశేషమున భరతఖండమున నేడు తిరిగి రామరాజ్యము సంస్థాపింపఁ బడినది.

సీ॥ ధూమకేతుశ్శోభ దొలగె గోబ్రాహ్మణ ప్రకరంబులకునెల్ల స్వస్తియయ్యె
నవనీతలంబునందతి వృష్టిభయమారె నెలకు వానలుమూఁడు నిండఁగురిసె
జారచోరాదుల సంచారములుమానె సస్యసమృద్ధిచే జగతివెలసె.
ధర్మంబు నాల్గుపాదములఁ బ్రవర్తిల్లెఁ గలి మహాదుర్దశగడచిపోయె
జంతుహింసాఘకార్యము లంతమయ్యె! కల్లుపాకల విభవంబు కట్టువడియె
ప్రజల కందరకును రామరాజ్యమయ్యె కలిత గాంధీశకారంభ కాలమందు

ఓహోహో! ప్రకృతియంతయుఁ గన్నుల పండువుగానున్నది.

సీ॥ రాట్నంపు ఘన సుదర్శన చక్రదీప్తి మాంఛెస్టరు నోడగాఁ జేయువారు
పరదేశసములినాంబర ధారణాఘంబు దేశీయ వస్త్రాళిఁ దీర్చువారు,
అతినైచ్యము వహించునట్టి వృత్తిని మాని, పావన హలము చేపట్టువారు,
పశుహింసయును సురాపానంబు నఘముగా నెంచి వేగమె విసర్జించువారు
లలిత కళలను వెండియు వెలయఁజేయ మంచి పాఠశాలలను నిర్మించువారు
పూర్వవేష భాషాదులఁ బూనువారు కలిత గాంధీ శకారంభ కాలమందు॥

[తెరలో]

జయ్ భరతమాతకు జయ్ స్వరాజ్ కీ జయ్

భర— [విని] అది స్వరాజ్యరథజయ నినాదమె యగుచును పాంచాలితో గూడి నేనీదివ్యరథయాత్రనవీక్షింపనేగెదను [ఆకాశముఁజూచి] ఓహో అంబరచారు లందఱు నెట్టిరథా యాత్రం జూడ విమానారూఢులై వచ్చియున్నారు.

గీ॥ మున్ను సీతతో రఘురామమూర్తి పురికి
పుష్పకము నెక్కి యేతెంచుపొలుపునను, స్వ
రాజ్యరథమున భరతసామ్రాజ్యలక్ష్మి
తోడఁ జనుదెంచెనదె మహాత్ముండు గాంధి.

[నిష్క్ర]

ఇది శ్రీ భద్రాచల కాపురస్థుఁడును సుజనవిధేయుఁడును నగు సోమరాజు
రామానుజరావుచే వ్రాయబడిన, స్వరాజ్యరథమహానాటకమున
"రామరాజ్య స్థాపన" మను చతుర్థాంకము

సంపూర్ణము

స్వ రా జ్య ర థ ము

పంచమాంకము.

[రథాయాత్ర]

[భరతమాతయు పాంచాలియు యథోక్తముగాప్రి॥]

భర—[ఆనందముతో]ఓభారతీయులారా! రండురండు! గుములుగూడిరండు! సమయ మువచ్చినది! స్వరాజ్యరథము జయజయనినాదములతోడను; ప్రబలఘంటారావములతోడను, నేతెంచుచున్నది వినుఁడు వినుఁడు

సీ॥ రాట్నంపుగుర్తుతో రాజిల్లుకేతనం బంబరస్థలి నాట్యమాడుచుండ,
కోటిరూప్యంబుల మేటియౌ వసుగాసి, తన్మధ్యమునధగధగరహింప
హాసమందర వదనారవిందముతోడ సారధిగాంధియై సంచరింప
సత్యాగ్రహవ్రతాచరణయోగ బలంబెయరదంపు రజ్జువై వెలుఁగొలుప
హైందవతురుష్క భేదమింతైనలేక, ప్రజలుతా మొక్కటై త్రాడువట్టిలాఁగ,
ప్రబలజయనాదఘంటారవములతోడఁ, బాజ్యమైవచ్చె! నదిగో! స్వరాజ్యరథము!

ఓభారతీయులారా! ఇట్టితిరుణము మీకింక ఘోరతపంబాచరించినను లభింపదువినుఁడు.

సీ॥ లోకమాన్యుఁడు పరలోకంబునందుండి "విజయోస్తు"టంచుదీవించుచుండ
నమరులెల్లను విమానారూఢులై పారిజాతపుష్పంబులఁ జల్లుచుండ
పదునాల్గుభువనముల్ భారతీయుల కీర్తిగీతంబులెలమి సంకీర్తనేయ
మాతృవిద్రోహులై శత్రుపక్షముఁబూను జనులగుండెలుఝల్లుఝల్లుమనగ
భువిని ముప్పదికోట్ల హైందవులతోడ, నార్యగాంధీమహాత్ము నధ్వర్యమునను,
భరతరాజ్యరథములాగవచ్చుకన్న, భాగ్యమబ్బునె కోటిజన్మలకైన

[తెరలో]

జేయ్ భరతమాతకు జేయ్ స్వరాజ్‌కీ జేయ్

[అనేకులుస్వరములు]

భర—ఆహాహా! నేనీయానందమునెట్లు భరింతును? ప్రకృతిసంభూతమైన దాతిగానే నింతటి మహదానందము ననుభవింపలేదు. నాపుత్రులారా! నాభారతీయులారా!! మిమ్ముల నేనేమని దీవింతును?

చ॥ పరులకు సేవజేసిన యపార మహాదురితంబు నేటితో
భరతధరాతల ప్రజలఁబాసెడుఁగాక! భవిష్యమందు సో
దరులయి భారతీయులు ముదంబుఁ జెలంగ స్వరాజ్యనాథులై
గురుతర కార్యదీక్షగయికొందురుగాక! స్వధర్మకాములై

పాంచా—తల్లీ! భరతమాత! స్వరాజ్యరథయాత్రం గన్నుల కఱువుదీర వీక్షింపఁ గలిగితిని— ఆజనసమూహంబున గంభీర స్వరూపులయి కవలవలెనున్న వారిద్దఱు నెవ్వరు?

భర—పాంచాలరాజ్యలక్ష్మి! వినుము—

సీ॥ శాత్రవభీమ పంచాస్యసన్నిభములౌ వదనముల్జూపర కదటుగొలుప
సరిరాక నిగనిగమెఱయు షేర్వాణీలు దళములై జానువుల్దాకుచుండ
నొక్కించుకంత పొడవైన యున్నిటోపీలపై వెలిబాలచంద్రాంకములు వెలుంగ
శౌర్యప్రదీప్తి కాస్థానంబులైనట్లు వడియెక్కు మీసలూర్ధ్వములుగాఁగ
కతములమునల్మాన్ పతాకములఁదాల్చి యిరుదెసలవార లాలిసోదరులు సుమ్ము
అందుభూరిభుజుఁడు షౌకతాలి; యవలవెలయు మహ్మదాలి యనంగఁ బిన్నయతఁడు

పాంచా—వీరినిగనుటవలన నీ జన్మము నిజముగా ధన్యమయినది- వీరిలో నాయకులగు వారిని నిరూపించి నాకెఱింగింపుము.

భర—

గీ॥ పూజ్యధర్మస్వరూప స్వరాజ్యరథముఁ
బ్రబల సత్యాగ్రహంబను త్రాడు పట్టి
యిరుదెసల నిల్చి జయజయా విరతనాద
ముల నొనర్చెడు జనులలోపలను చూడు
మతఁడు లజపతిరాయఁడత్యంత సుకృతి
యతఁడు చిత్తరంజనదాసుఁ డతఁడు నెహ్రూ
యతఁడు మాలవ్యఁడావలి యతఁడు లాలు
కనుము వారి కపర్ది కేల్కారులమ్మ
వేంకటప్పయ్య యాతఁడె విజయరాఘ
వుండు కస్తూరి రంగాఖ్యులుండిరచట
కనుము మరియు నెందరో మహాఘనులు గలరు
కార్యదీక్షనుఁ దమ భుజస్కంధములను
బూని రాష్ట్రరథములాగఁబూనినారు

పాంచా— తల్లీ

గీ॥ కోటిసూర్యప్రకాశంబు గుమురు కొనఁగ
నొగలపైఁ గూరుచుండి సంతోషమునను
రక్తతామరవగు సుదర్శనముఁబోలు
నాయుధముదాల్చియున్న వాఁడతఁడు హరియె?

భర— పాంచాలీ! ఆదివ్యమూర్తిని నే గుర్తింపఁజాలక పోయితివా? కరుణాసాంద్ర ప్రఖ్యాత నామధేయ విరాజితుఁడై, పరివ్యాప్త సర్వదిఙ్మండల నిజచరితామృత మాత్ర సకలలోక ప్రజానివహానుతుఁడై, నిజాత్మీయాధ్యాత్మిక బల సంరక్షితానేకపతితుఁడై, సకల శాత్రవవిజయ సమర్థ సత్యాగ్రహాస్త్రుఁడై, దక్షిణాఫ్రికాదేశ మధ్యంగతసమస్త హూణశాత్రవాజితుఁడై, సుజనపూజితుఁడై, మహోద్ధతుఁడై, యంచితుఁడై, దివ్యపదలాభ వాంఛితాత్ముఁడగు గాంధీమహాత్ముఁడుసుమీ.

గీ॥ అతఁడు గాంధీమహాత్ముఁ డత్యనఘమూర్తి
హరియె యీగతి జనియించె ననఁగవినవొ?
యతనిహస్తంబునను స్వరాజ్యంబుఁగూర్చు
రాట్నమనునది యది సుదర్శనసమంబు

రథమీవంకకే వచ్చుచున్నది. మనమిందుండరాదు. రమ్ము.

[ఇరువురు నిష్క్రమి]

[తరువాత స్వరాజ్యరథమును తోలుచు నొగలపై గాంధియు త్రాడులాగుచు ముప్పదిమూఁడు కోట్ల భారతీయులును ప్రవే]

భార— జేయ్ భరతమాతకు జేయ్ స్వరాజ్ కీజేయ్ మహాత్మాగాంధీకీజేయ్ హిందూ ముసల్మాన్కీ జేయ్

గాంధీ— మహాజనులారా! రథమొక్కక్షణము నిలుపనిండు ప్రార్థించుచున్నాను.

భార— మహాత్మా! ఇంకెక్కడనిలుచుట! సాగినరథము నిలుచునా! అప్రయత్న సంచారమొనరింపు నీరాష్ట్రమహారథగమనము నాపనెవ్వరి వశము?

గాంధీ— నాయనలారా! ఎటులయిన నిలుపవలయును. ఎవ్వరోయొక్క శ్వేతముఖియగు వృద్ధురాలును నొక భారతీయుఁడును మార్గమున కడ్డముగానున్నవారు అహింసా పరమోధర్మః అను ధర్మము నుగ్గుబాలతో గ్రహించిన భారతీయులమగుమన పవిత్రరథాంగ మితరుల హింసింపనీయరాదు. అశక్తులకు తొలఁగనవకాశమిచ్చు టుత్తమవాహనారోహకుని ముఖ్యధర్మము. సోదరులారా! వారిని పోనిండు క్షణమాత్ర మీసర్వభారతజనమనోరథ సిద్ధికరంబగు రథంబు నిట నిలుపుడు

షౌక— భారతీయ సోదరులారా! నిజము గాంధీమహాత్ముని వచన ప్రకార మొక్క నిముసము స్వరాజ్యరథమును నిలువనిండు.

భార— మహాప్రసాదము. [రథమును నిలుపుచున్నారు.]

గాంధీ— మహాజనులారా? ఆమార్గమునందున్న వారెవ్వరో గుర్తించితిరా!

భార— చిత్తము- మన అనీబీసెంటమ్మయు శ్రీనివాసశాస్త్రియునని తోచుచున్నది!

గాంధీ— మహాజనులారా? అపకారులకేని యుపకారమొనరించు మన యార్యపవిత్ర ధర్మాచరణమును స్వార్థమనసీమలనుండి తొలఁగనీయకుఁడు— [ముందుకరికించి] ఆర్య శ్రీనివాసా పూజ్యురాలా బీసెంటమ్మ మాకు దారినిండు.

మ॥ శరచాపంబులు మాని కేవల మహింసాధర్మముం బూని రా
ష్ట్రరథంబుద్ధతి లాగుచుంటిమిగదా! సద్ధర్మశౌర్యాతిథీ
కర చక్రాంతరభాగమందు మడియంగా నెంచి నారేమి స
త్కారుణ్యమార్గమొసంగుఁడీ శత నమస్కారాళిఁ గావించెదన్

[నమస్కరించుచున్నాడు]

షౌక— ఆర్యా! వీరల నింకను మన్నింపవచ్చునా! వీరికింకను నమస్కారము లొనరింతువేమి?

ఆ॥ ఒసరఁ గొన్నినాళ్ళు హోంరూలటంచుఁ గో
లాహలంబొనర్చి సాహసంబుఁ
గొనెడుపట్ల తెల్లగుణముఁ జూపించె నీ
వనిత కెవరుసాటి వసుధలోన

మఱియు నీభారతీయ కనిష్ఠభ్రాతయగు శ్రీనివాస శాస్త్రిగారు

గీ॥ పూజ్య భరతాన్వయంబునఁ బుట్టినాఁడు
చిరము తెల్లవారికి జేవఁ జేసినాఁడు
వారిడంబముల్గని భ్రమపడినవాఁడు
తల్లికే ద్రోహ మాత్మలోఁ దలచినాఁడు

గాంధీ— అయినను వీరిని మనము మన్నింపవలయును సోదరా చూడు

ఉ॥ ఎందు జనించెనో యెటులఁగ మెన్నిదినంబులు సేవజేసెనీ
హైందవ రాజ్యలక్ష్మికి సహాయత నానిబిసెంటు పూజ్యురా
లెందు జనించి యేమయిన నీతఁడు భారతపుత్రుఁడాటచే
నందరు శ్రీనివాసుని దయాపరతం గనితీరఁ గావలెన్
కావున దయతో నొక్కక్షణమునిలుపుఁడు.

షౌక— చిత్తము.

[తరువాత, మార్గముననున్న అనిబిసెంటు, శ్రీనివాసశాస్త్రి కనఁబడుచున్నారు]

అని— ఆర్యా! శ్రీనివాసశాస్త్రీ! స్వరాజ్యనిరోధమునకు మన మొనరించిన ప్రయత్నములన్నియు విఫలములయ్యెను! అదిగో స్వరాజ్యరథము మహాత్ముని సంకల్పబలమునం దోలింపఁబడి వచ్చుచు వేయున్నారు. ఇప్పుడేదిమార్గము?

శ్రీని— మనమీమార్గమున కడ్డముగాఁ బరుండి కదలకుండుటయే మార్గము

అని— ఒకవేళ మనపైనుండి సాగి పోరదుగదా

శ్రీని— అట్లెన్నటికిని జరుగదు!— అహింసావృత్తిగల గాంధీమహాత్ముని సారథిత్వమున మనపైఁ బడుట యసంభవము

అని— కానిమ్ము పాకశాలిం జూచి భీతిల్లుచున్నాను

శ్రీని— ఇది తుదప్రయత్నమేకదా

గాంధీ— [స్వగ] వీరు నామాటలు విసునట్లు లేదు [ప్రకా] ఓయార్యులారా! ఇంకను దారి తొలఁగరేమి? మాకుఁ గాలాతీతమగుచున్నది. స్వరాజ్యసంస్థాపన సుముహూర్తము దాటిపోవుచున్నది లెండు

పాక— ఓహో పూజ్యులారా

సీ॥ తెల్లవారల సీమదేశంబు గాదిది పరమ పావనమైన భరతభూమి
కౌన్సిలుసభల సంగ్రామ మిచ్చట లేదు గ్రామపంచాయతీల్గలవు మాకు
బహిరంతరవిరోధభావముల్గనరావు సత్యమార్గమె మాకు శరణమెపుడు
ఇకనింగిలీషు లేదీ దేశమందున విమలగీర్వాణమే విద్యమాకు
ఇచట మీహితులైన మాంట్గేగుగారు సత్యమూర్తియు లాయిడుజార్జిగారు
కానుపింపరు మీకు మీగౌరవంబు సీమలో గలదచటికిఁ జేరఁబొండు
మహాత్మా! వాకిప్పుడే యనుజ్ఞనొసంగుము.

శా॥ అంధప్రక్రియనున్న కాలమున నేయన్యాయమో చేసిమా
బంధంబుల్దెగఁగొట్ట నెంచిన మహాపాపాత్ము లీ వారిసం
బంధంబీగి, స్వరాజ్య యత్నమునసంప్రాప్తిస్సితుండైన యీ
గాంధీ శిష్యుడు రాష్ట్రమార్గమును నిష్కంటకంబుఁ గావించెదుక్

గాంధీ— [పాకశాలినివారించి] నాయనా! ఇంకను పశుబలమే ప్రధానమని యెంచి అం- ఆర్య. శ్రీనివాస దేవీ బీసెంటమ్మా మాపలుకులు మీరువినుటలేదు ఏకీభవించిన యీముప్పదిమూఁడు కోట్లభారతీయుల యాత్మబలముచే నప్రయత్నముగ నీరథచక్రములు దొరలుచు నని భీతిల్లుచున్నాఁడను ఆత్మ విశ్వాసము లేని నాటిభారతీయుల ప్రబోధించియణఁగియున్న వారియంతశ్శక్తిని, మేల్కొలుపు వఱకే గాంధీ ప్రభావముకాని పరిపక్వప్రభావులగు నీముప్పది మూఁడుకోట్ల గాంధుల యాత్మబలమునుఁ బ్రతిఘటించి రథము నణచుటకు దుర్బలుఁడగు నీమోహనదాసునకు సాధ్యమా? తల్లీ నాశక్తిని మీరుచున్నది. [అర్థోక్తియందే]

[బీసెంటు శ్రీని వాసులు తమంత ప్రక్కకు తప్పుకొనుసంతలో రథచక్రములు దొరలును బీసెం॥ శ్రీని భీతిలి రథరజ్జువు నాధారము జేసికొని తొలఁగుచున్నారు.]

పాక— హా! తుదకు తమకును సత్యరూపమగు నీరజ్జువే యాధారమయినదా

మహా— ఈరజ్జుస్పర్శమాత్రముననే వీరిజన్మములు సార్థకములగు నట్లు భగవంతుఁడనుగ్రహించును గాక! ।

భార— జేయ్ భారతమాతకు జేయ్ [రథము లాగుచున్నారు.]

గాంధీ— సోదరులారా! పూజ్యులం బరిహసింప నేల? [మహాజనులం జూచి]

సీ॥ దౌర్జన్యభావంబు వర్జింపఁ దన్నంత సతికాంతమానిన యన్నలార!
సామ్రాజ్యనిధికి బిక్షాపాత్రఁ బూనఁగ తను భూష లిచ్చిన తల్లులార!
జాతీయవిద్యావిశారదుల్ గండన్న బడులు వీడిన చిన్ని బాలులార!
బావిసత్యంబును మానుమన్నంతనే పనులుమానినయట్టి, భవ్యులార!
భరతమాతగన్నట్టి యో పాపలార! యతిభరముఁ దాల్చి మీదు సాహాయ్యమునను
ధీరతను స్వరాజ్యంబు సాధింపనుంటి జయజయ నినాద మొకమారు పలుకఁరయ్య!!

భార— జయ జయ భరతమాతకు జయ [కోలాహలము చేయుదురు]

[తరువాత అరవిందఘోషు ప్ర]

గాంధీ— ఓమహాజనులార! పరమఋషీంద్రుఁడగు నరవిందయోగికి నమస్కరింపుఁడు

భార— జయ! అరవిందయోగికి జయ!!

[అందరును నమస్కరింతురు]

అర— వత్సా! గాంధీ!! నీసంకల్పమహాత్మ్య మతి సంస్తవనీయమయినది!

గీ॥ నాజపంబున కింత భంగమ్ము లేక
ఘనతర స్వరాజ్యము నందఁగలిగినావు,
భారతీయుల కీర్తి సంపదల కాంతి
నిఖిల దిఙ్మండలంబుల నింపినావు

గాంధీ— ఇదియంతయును దేవర యాశీర్వచనబలమే ఈజరుగఁదగిన కొఱతయు శుభప్రదముగా జరుగు నట్లనుజ్ఞనిందు

అర— భరతమాత కటాక్షమున నంతయు సఫలమగును హైందవరాజ్యలక్ష్మికి పారతంత్ర్య దినములు పోయినవి—

—[భరతమాత ప్ర]—

అర— ఆహా! భరతమాత! భరతమాత! ఏమి నేటిమనమహాభాగ్యము?

[అందఱుచేతులు జోడించి]

"సుజలాం సుఫలాం" ... ...

[స్తోత్రము చేయుచున్నారు]

భర—[చేయియెత్తి] వత్సా! కరుణాసాంద్ర గాంధీ! నీకరుణావిశేషమునఁ గదా నాకునిజమగు పుత్త్రులు చేకూరఁగలిగినది?

సీ॥ దక్షిణాఫ్రికలోన ధైర్యమూగిన భారతీయులవెతలెల్ల దీర్చినావు
భువిహింసా పరమోధర్మ యనుసూక్తి, నఖిలదేశంబులనింపినావు
ధర్మసంస్థాపనార్థంబుజన్మము నంది. సలలితతార్ష మతంబునిలిపినావు
హైందవదివ్యరాజ్యంబున పారతంత్ర్యమను భూతమున్దరిమినావు
సత్యసత్యామార్గంబున సకలదుష్టభీరుచిన్మయ మూర్తివై వెలిగినావు
నిర్మలార్ష గౌరవమును నిలిపినావు దివ్యపద వాంఛితాత్మ గాంధీమహాత్మ.

గాంధీ— తల్లీ లోకైకజనని వగునీవిమల కటాక్షప్రసారమున నే సకల భారతీయులుఁ పారతంత్ర్యపిశాచమునుండి వెలువడఁగలరు నేనిందుగావించినదేమియును లేదు స్వరాజ్యరథ మింతవఱకువచ్చినది భావికార్య ఫలితము నెట్టులుండునో యని యాత్మ బలవిశ్వాసములేక యింకను పాశ్చాత్యస్పర్శ వదలనిమూఢులగు భారతీయులనేకకమందితల్లడిల్లుచున్నారు. భావిఫలమును వీరందఱకొక్కమారు పదేశింపుము

భర—కుమారులారా! భీతిల్లవలదు. గాంధీమహాత్ముని యధ్వర్యమున మీకు సకల శుభములంతఁ గలుగును. భవితవ్యము నాలకింపుఁడు

సీ॥ భరతసామ్రాజ్యంబు భారతీయులచేత నింపుగా నింకఁ బాలింపఁబడును
నవనాగరిక భూతమనని యున్నన్నాళ్లు హైందవదేశంబు నంటరాదు
పరదేశభూపాలపరిపాలనంబు, మందునకైనఁగాని యిందుండఁబోదు
పాడిపంటలతోడ భాగ్యభోగ్యములతో శ్రీభారతావని చెలఁగఁగలదు
కఱవు మనదేశమందునఁ గానఁబడదు ధరణిసత్యానాచారభూతంబు తొలఁగు:
హైందవ తురుష్కులైకమత్యకంబుఁ గలిగి క్షీరనీరములట్లింక చెలఁగఁగలరు

భర—తథాస్తు!

గాంధీ—భారతీయసహోదరులారా! భరతమాత మార్గముం జూపుచున్నది. నేను రథ ముఁదోలుచున్నాను. తిరిగి స్వరాజ్యరథమును సాగనిండు.

భార— ఏయి భరతమాతకు జేయ్ స్వరాజికి జేయ్ [రథములాగుచున్నారు,]

[అందఱును నిష్క్ర]

ఇది శ్రీ భద్రాచల పురవాసియు, సుజన విధేయుఁడును నగు సోమరాజు
రామానుజ రావుచే రచింపఁబడినస్వరాజ్యరథ మహానాటకమున
"రథయాత్ర"యను పంచమాంకమును, సర్వమును
సంపూర్ణము.

END OF
TITLE